CC-O. In Public Domain. Digitized by eGangotri



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



శ్రీకృష్ణావతారం

ఆంగ్లమూలం: శ్రీ రాఘవేశానంద స్వామి
తెలుగు సేత: శ్రీ జ్ఞానదానంద స్వామి
చిత్రాలు: పద్మవాసన్

శ్రీ రామకృష్ణ మఠము
మైలాపూరు, మద్రాసు-600004.

Sri Vidya Bharathi
Book Centre,
Bharathi Street,
SRINGERI - 577 139.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



Published by:

© The President
Sri Ramakrishna Math
Mylapore, Madras-600 004

All Rights Reserved
First Impression
I-5M 3C-6-89

ISBN 81-7120-154-7

Printed in India at
Sri Ramakrishna Math Offset Press
Mylapore, Madras-600 004

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ మహావిష్ణువు భూలోకంలో అవతరిస్తానని మాట యిచ్చుట

పూర్వం ఒకప్పుడు దుర్మార్గులు, దుష్టులు ఐన మహారాజుల రూపంలో వున్న అసురుల దుష్ప్రవర్తన వల్ల భూదేవి నానాబాధలూ పడుతూ కృంగి కృశించిపోసాగింది. ఆమె యీ బాధలను యిక ఓర్చుకోలేక ఒక గోవు రూపంలో సృష్టికర్త బ్రహ్మ వద్దకు వెళ్ళి మొరపెట్టుకుంది. ఆమె అనుభవిస్తున్న బాధలకు బ్రహ్మదేవుడు ఎంతో నొచ్చుకుని, "అమ్మా! సర్వశక్తివంతుడైన శ్రీమన్నారాయణుడొక్కడే నిన్ను ఆదుకోగలడు. నాతోబాటు రా! మనం ఆయన్ను ఆశ్రయిద్దాం" అన్నాడు. పరమేశ్వరునితోసహా వారందరూ వైకుంఠానికి వెళ్ళారు. పాలకడలిపై శయనించివున్న మహావిష్ణువును భక్తిప్రపత్తులతో ప్రార్థించారు. బ్రహ్మ ధ్యానమగ్నుడయ్యాడు. అప్పు డాయన కొక కంఠస్వరం వినబడింది. అది మహావిష్ణువు కంఠస్వరమే. ఆ దివ్యవాణిని విన్న బ్రహ్మ తన నిష్ఠనుండి బయటపడి, దేవతలతో యిలా అన్నాడు:

"నేను నిశ్చల ధ్యానమగ్నుడై వున్నప్పుడు విన్న శ్రీమన్నారాయణుని పలుకులు చెబుతున్నాను. భూదేవి పడుతున్న యాతనలు ఆయనకు బాగా తెలుసు. భూలోకంలో దేవకీ వసుదేవులకు కుమారుడుగా ఆయన అవతరించబోతున్నాడు. వెంటనే మీరంతా యదుకులంలో జన్మలు స్వీకరించి ఆయనకు సహకరించాలి. ఆయన అవతార సమాప్తి వరకూ మీరూ భూలోకంలో వుండాలి."

దేవకీ వసుదేవుల వివాహం

శ్రీమన్నారాయణుడు దేవకీ వసుదేవులకు పుత్రుడుగా అవతరిస్తానని చెప్పాడు కదా! వారెవరో తెలుసా? అప్పట్లో 'యదు' అనే మహారాజు వుండేవాడు. ఆయన అనుయాయులే యాదవులు. యాదవుల ప్రభువు శూరుడు. అతడి రాజ్యం మధుర, శూరసేన అని రెండుగా విభజింపబడి ఉంది. ఉగ్రసేనుడు, దేవకుడనే సోదరుల్లో ఉగ్రసేనుడు మధురకు రాజయ్యాడు. అతడి కుమారుడే కంసుడు. దేవకునికి దేవకి అనే కూతురు వుంది. కంసునికి దేవకి అంటే అమితప్రేమ. ఎందుకంటే అతనికి తోడబుట్టిన చెల్లెళ్ళులేరు. శూరుని కుమారుడు వసుదేవుడు. దేవకీ వసుదేవులకు వివాహం నిశ్చయించబడింది. వివాహ వైభవాలన్నీ పూర్తి అయ్యాక వసుదేవుడు దేవకితో బయలుదేరడానికి సన్నాహాలు చేయసాగాడు. కంసుడే ముందు నిలబడి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాడు. వంద కాంచన రథాలు, నాలుగు వందల ఏనుగులు, పెద్ద సైన్యం వారితోబాటు బయలుదేరింది. కంసుడు తన ప్రియ సోదరిని విడిచిపెట్టలేకపోయాడు. అతడు దేవకీ వసుదేవులున్న రథం వద్ద కొచ్చి సారథిని దింపి, తానే ఆ రథానికి సారథ్యం వహించాడు. అలా రథం నడుపుతూ వున్నప్పుడు అతడికి ఆకాశవాణి యిలా చెప్పింది: "మూర్ఖుడా! నువ్వు రథంలో ప్రియంగా తీసుకుపోతున్న స్త్రీ యొక్క అష్టమ గర్భాన పుట్టినవాడు నిన్ను వధిస్తాడు."

ఆ మాటలు విని భయంతో కంపించిపోయాడు కంసుడు. మరుక్షణం రథం ఆపాడు. తన ప్రియసోదరి శిరోజాలు ఒకచేతబట్టి, మరో చేతితో ఒరనుండి ఖడ్గాన్ని లాగి ఆమె తలను నరకబోయాడు. కంసుడు ఎలాంటివాడో చూడండి! కొన్ని క్షణాలకు ముందు తన చెల్లెలిపై ప్రీతి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కొద్దీ తానే స్వయంగా రథ సారథ్యం వహించాడు. ఇప్పుడు తన ప్రాణాలకే ఎసరు వస్తుందన్న తక్షణం ఆ ప్రేమ అంతా మాయమైపోయింది. ఇప్పుడు అతడు దేవకికి బద్ధ శత్రువై పోయాడు.

'పాపిష్టిదానా! నీపై యింత ప్రేమ కురిపించానే! నన్ను చంపబోయే హంతకునికి నువ్వు తల్లివవుతావన్న మాట. అదెలా జరుగుతుందో నేను చూస్తాను. నిన్నిప్పుడే చంపేస్తాను. ఆపైన భయపడాల్సిన పనిలేదు,' అంటూ కంసుడు దేవకిని దుర్భాషలాడసాగాడు.

వసుదేవుడు అడ్డంపడి కంసుని ప్రశాంతపరచడానికి ప్రయత్నించాడు. 'బావా! నీ చేతులమీదేగదా నీ ముద్దు చెల్లెలి పెళ్ళి జరిపించావు. ఆ చేతులతో యిప్పు డామెను చంపబోతున్నావా? కాస్తకూడా కనికరం లేకుండా ఎలాంటి దారుణానికి పూనుకున్నావు? చెల్లెలిని కనికరించి విడిచిపెట్టు.'

కాని వసుదేవుని మాటలతో మనసు కరుగుతుందా? అందువల్ల వసుదేవుడు ఒక ఉపాయం ఆలోచించాడు. 'చూడు బావా! నీకు నీ చెల్లెలివల్ల ఏలాంటి హానీ కలుగ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బోదు. ఆమెకు పుట్టబోయే బిడ్డ నిన్ను చంపుతాడనే కదా నీ భయం. ఆమెకు పుట్టబోయే ప్రతి శిశువునూ నీకు అప్పగిస్తానని వాగ్దానం చేస్తున్నాను' అన్నాడు వసుదేవుడు.

ఆ మాటలకు కంసుడు తృప్తిపడ్డాడు. వసుదేవుడు తన మాటలను నిలబెట్టుకుంటాడని అతనికి తెలుసు. అందువల్ల చెల్లిని చంపటం మానుకుని, వదిలిపెట్టేశాడు. కంసుని ప్రశంసిస్తూ వసుదేవుడు, దేవకిని తీసుకుని వెళ్ళిపోయాడు.

కాలక్రమాన దేవకి ఒక మగ శిశువును ప్రసవించింది. నామకరణం చేయడానికి వసుదేవుడు బ్రాహ్మణులను ఆహ్వానించాడు. వారా శిశువుకు 'కీర్తిమంతు' డని పేరు పెట్టారు. కాని ఆ దంపతుల ఆనందం ఎంతో కాలం నిలువలేదు. తన వాగ్దానం ప్రకారం వసుదేవుడు ఆ బిడ్డను కంసునికి అప్పగించాల్సి వుంది. ఆడి తప్పనివాడైన వసుదేవుడు ఆ శిశువును కంసుని వద్దకు తీసుకువెళ్ళి, 'ఇదుగో, మాట ప్రకారం నా బిడ్డను నీ కిచ్చివేస్తున్నాను. ఈ బిడ్డను ఏమన్నా చేసుకో' అంటూ, బిడ్డను అప్పగించాడు.

వసుదేవుడి సత్యసంధతకు కంసుడు అతడిని అభినందించాడు. చిరునవ్వుతో ఆ బిడ్డను వసుదేవుని కందిస్తూ

'ఈ చిన్నారి శిశువును నేను చంపదలచుకోలేదు. నన్ను చంపబోయేది అష్టమ గర్భంలో పుట్టబోయే శిశువే కాబట్టి, నీ మొదటి బిడ్డవల్ల నా కే ప్రమాదం రాబోదు' అన్నాడు. కంసుని ప్రశంసిస్తూ ఆ బిడ్డను తీసుకుని వసుదేవుడు వెళ్ళిపోయాడు. కంసుడి మనస్సు ఏ క్షణానైనా మారిపోయి, తన బిడ్డను చంపేస్తాడని వసుదేవుడికి తెలుసు. చివరకు జరిగిందీ అదే.

కంసుడు యాదవులను హింసించటం

ఒకసారి నారదుడు కంసుడి వద్దకు వచ్చాడు. మాటల మధ్యలో గోకులంలో వుంటున్న యాదవు లంతా మహావిష్ణువు ఆదేశానుసారం రాక్షస సంహారానికై భూమి మీద జన్మించిన దేవతలే అని స్పష్టం చేశాడు. కంసుడిని మళ్లా భయం ఆవరించింది.

తక్షణం దేవకీ వసుదేవులను చెరసాలలో పడవేశాడు. వారి మొదటి శిశువును విడిచిపెట్టడం పొరపాటని, వెంటనే దేవకి చేతిలోవున్న బిడ్డను లాక్కొని నిర్దాక్షిణ్యంగా చంపేశాడు. యాదవులను బద్ధశత్రువుల క్రింద జమకట్టి వారిని నానావిధాలుగా హింసించసాగాడు. తన తండ్రి ఉగ్రసేనుడు యాదవులకు నాయకుడు కాబట్టి ఆయన్ను కూడా చెరసాలలో వేయించాడు. కంసుని హింసలు భరించలేక యాదవులు నలువైపులా పారిపోయారు.

యోగమాయ నియమనం

కాలక్రమాన దేవకి ప్రసవించిన శిశువులు ఆరుగురిని కంసుడు చంపేశాడు. ఇప్పుడు ఆమె గర్భంలో ఏడవ శిశువు పెరుగుతోంది. సాక్షాత్తు ఆదిశేషుడే ఆ ఏడవ శిశువుగా దేవకీ గర్భంలో పెరుగుతున్నాడు. తను భూలోకంలో అవతరించడానికి తగిన సమయం యిదేనని, మహావిష్ణువు యోగమాయను పిలిచి యిలా అనుజ్ఞ యిచ్చాడు: 'దేవీ! నువ్వు వెంటనే గోకులానికి వెళ్ళు. అక్కడ వసుదేవుడి రెండవ భార్య రోహిణి వుంది. దేవకీ గర్భంలో పెరుగుతున్న ఆదిశేషుని అంశను రోహిణి గర్భంలో ప్రవేశపెట్టు. రోహిణి ప్రసవించబోయే శిశువు బలరాముడుగా పిలువబడతాడు. నేను దేవకి అష్టమ గర్భంలో ప్రవేశిస్తాను. అదే సమయంలో నువ్వు యశోదానందులకు కుమార్తెగా జన్మించు.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇలా పరిపరివిధాల ఆలోచిస్తూ దేవకిని చంపకూడదని నిర్ణయించి, ఆమె ప్రసవించబోయే బిడ్డకోసం అసహనంతో ఎదురుచూడసాగాడు. ఆ బిడ్డను గురించిన ఆలోచనలే సదా అతడిని పీడిస్తున్నాయి. కూర్చోడానికి వెళతూ హఠాత్తుగా ఆగిపోయేవాడు. అక్కడ చిన్నబిడ్డను చూసినట్లు భ్రమ కలిగేది. 'ఎంత ఘోరం జరిగుండేది. ఆ బిడ్డ మీద కూర్చోబోయాను కదా!' అని అనుకునేవాడు. హంస తూలికా తల్పంమీద పడుకోబోతే అక్కడా ఆ పసికందు కనబడినట్లు భ్రమకలిగేది. ఇలా అడుగడుగునా ఆ శిశువు అతణ్ణి పీడించసాగింది.

భగవంతుని ఆదేశానుసారం యోగమాయ దేవకీ గర్భాన్ని రోహిణీ గర్భానికి మార్చింది. అందువల్ల దేవకికి గర్భస్రావం అయినట్లు భావించి అందరూ రోదించసాగారు. ఆ రోదన విన్న కంసుడు దేవకి ఏడవ శిశువు చనిపోయిందని ఆనందించాడు.

మహావిష్ణువు దేవకి గర్భంలో ప్రవేశించుట

తాను భూలోకంలో అవతరించ నిర్ణయించిన మహావిష్ణువు మొదట వసుదేవుని హృదయంలో ప్రవేశించాడు. వసుదేవుని ముఖమండలం దివ్యతేజస్సులో ప్రకాశించసాగింది. ఆ దివ్యప్రకాశాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఆ తరువాత విష్ణువు దేవకీ గర్భంలో ప్రవేశించాడు. ఆమె దివ్యతేజస్సుతో వెలిగిపోసాగింది. ఇప్పుడామె అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకునికి తల్లి కాబోతున్నది కదా! ఆమె నుండి వెలువడుతున్న దివ్యతేజస్సు ఆ కారాగారాన్నే ప్రకాశింపచేసింది. ఈ అద్భుతాన్ని చూసి కంసుడు యిలా అనుకున్నాడు: 'నిశ్చయంగా నా బద్ధవిరోధియైన నారాయణుడు ఈమె గర్భంలో ప్రవేశించి వున్నాడు. లేకపోతే యీమెనుండి యిలాంటి దివ్యతేజస్సు ఎలా వెలువడుతుంది? నే నిప్పుడేం చెయ్యాలి? ఈమెను చంపేస్తే? ఎలా చంపడం? కేవలం ఒక అబలను, గర్భవతిని చంపడమా? ఇప్పుడు యీమెను చంపితే లోకం నన్నే నిందిస్తుంది. నేను అపకీర్తి పాలవుతాను. నా ఆయుస్సు తగ్గిపోతుంది.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మ పరమేశ్వరులు దేవకికి దర్శన మివ్వడం

బ్రహ్మ దేవుడు, పరమేశ్వరుడు, నారదుడు, వ్యాసుడు వంటి మహర్షులతో అదృశ్యరూపంలో దేవకి వున్న కారాగారం వద్దకు వచ్చి, బాలకృష్ణుడుగా జన్మించనున్న శ్రీమన్నారాయణుని స్తుతించ సాగారు.

'దేవదేవా! దుష్టశిక్షణ, శిష్టరక్షణ చెయ్యడానికి నువ్వు మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, పరశురామ, వామన, రామ అవతారాలు స్వీకరించావు. అలాగే ఇప్పుడు కూడా యీ నరరాక్షసుల బారినుండి సాధు జనులను రక్షించు. మా వినమ్రపూర్వక నమస్కారాలు స్వీకరించు.'

తరువాత వారు దేవకితో 'తల్లీ! నీ అదృష్టాన్ని ఏమని చెప్పాలి! సాక్షాత్తు ఆ భగవంతుడే నీ గర్భంలో వుంటున్నాడు. కాబట్టి కంసుని గురించిన ఎలాంటి ఆందోళనా పడకు. సర్వజగద్రక్షకుడైన పుట్టబోయే నీ కుమారుడు కంసుని అవలీలగా సంహరిస్తాడు' అంటూ ఆమెను అనునయించి, వెళ్ళిపోయారు.

బాలకృష్ణుని జననం

భగవంతు డంటేనే ప్రేమకు, ఆనందానికి, శాశ్వత శాంతికి నిలయం కదా! అలాంటప్పుడు భగవంతుడే అవతరింపబోయేప్పుడు ప్రకృతి ఎంత రమణీయంగా శోభిల్లుతున్నదో కదా! అప్పుడు అర్ధరాత్రి. అంతటా పరమ ప్రశాంతత నెలకొని వుంది. నిర్మలాకాశంలో తారలు ప్రకాశిస్తున్నాయి. రోహిణీ నక్షత్రం ఉదయించిన శుభవేళ. కొలనుల్లోని తామరలు పూర్తిగా వికసించివున్నాయి కృష్ణుని ఆహ్వానించడానికోసమో అన్నట్లు. మలయమారుతాలు వీస్తున్నాయి, కృష్ణుని గర్భంలో ధరించిన దేవకికి హాయి కలిగించడానికి.

అడవులం దంతటా పక్షుల కిలకిలారవములు వినిపించ సాగాయి. నెమళ్లు ఫించాలు విప్పి ఆనందంతో నాట్యం చెయ్యసాగాయి. ప్రకృతి అంతటా శోభాయమానమైన ఆనందమే తొణికిసలాడుతూంది. దేవలోకంలో భగవంతుని అవతరణను సూచించే దేవ దుందుభులు మ్రోగాయి దేవతలు పుష్పవృష్టి కురిపించారు. ఇలాంటి శుభసమయంలో అర్ధరాత్రివేళ దేవదేవుడైన మహావిష్ణువు దేవకి గర్భమందు బాలకృష్ణుడుగా జన్మించాడు. జగన్మోహనాకారుడైన చిన్నారి శిశువును చూసి వసుదేవుడు మురిసిపోయాడు. అప్పు డొక మహాద్భుతం జరిగింది. అప్పుడే పుట్టిన ఆ మగశిశువు శంఖ చక్ర గదా పద్మధారియై శ్రీమన్నారాయణుడుగా వారికి దర్శన మిచ్చాడు. శ్రీవత్స లాంఛనము, కౌస్తుభమణి, పీతాంబర వస్త్రములు, కనకమయ భూషణములతో ఒప్పారే ఆదివ్య మంగళరూపాన్ని చూసి దిగ్భ్రమ చెందాడు వసుదేవుడు. దేవదేవుడే తనకు బిడ్డగా పుట్టాడని ఊహించాడు.

'ఇలాంటి అపూర్వ రూపలావణ్యుడైన శిశువును కాస్సేపట్లో కంసుడు చంపేస్తాడే' అని మొదట్లో బాధపడ్డ వసుదేవుడు తరువాత 'ఈ శిశువు సామాన్యుడు కాడు. సాక్షాత్తు భగవంతుడే' అనుకుని ఊరడిల్లాడు.

చేతులు మోడ్చి భక్తిప్రపత్తులతో భగవంతుని స్తుతించాడు. 'ఓ దేవదేవా! అత్యంత దయాళువైన నీవు ధర్మ సంరక్షణార్థం మా యింట అవతరించినావు. నాలో పెల్లుబికే ఆనందపారవశ్యాన్ని ఎలా వ్యక్తం చెయ్యాలో తెలియడం లేదు. నాలాంటి అదృష్టవంతుడు యీ ముల్లోకాల్లో లేడు. చక్రపాణీ! దుష్టుడైన కంసుడు నువ్వు మా వంశంలో జన్మిస్తావనే భయంతో మాకు పుట్టిన బిడ్డల నందరినీ నిర్దాక్షిణ్యంగా చంపేశాడు. నీ జనన వార్త వినగానే నిన్ను చంపడానికి పరుగెత్తుకు వస్తాడు,' అన్నాడు.

శ్రీకృష్ణుణ్ణి కంసుడు చంపలేడని వసుదేవునికి తెలుసు. కాని తండ్రిగా అతని హృదయం లేనిపోని భయాల్ని కల్పించుకొని బెంగపడింది.

దేవకి కూడా కంసునిపట్ల భయంతోనే వున్నా శ్రీమన్నారాయణుడే తనకు బిడ్డగా పుట్టినందువల్ల భయం వీడినదై ఆనందాతిరేకంతో భగవంతుని కీర్తించసాగింది. 'నీవు సర్వ జగద్రక్షకుడవైన శ్రీమన్నారాయణుడవు. ఈ దుష్ట కంసుని చంపి, ప్రజలను రక్షించు. వెంటనే నిన్ను నేను కంసుని పరం చెయ్యాలి. నా బిడ్డ లందరినీ కంసుడు ఎలా నిర్దాక్షిణ్యంగా చంపాడో నీకు తెలుసు. నేను నిన్ను ప్రసవించిన క్షణాన్నే, నిన్ను చంపడానికి పరుగెత్తుకొస్తాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నీ దివ్యరూపాన్ని ఆ పాపిష్ఠి కంసునికి చూపవద్దు. భక్తితో నిన్ను ఆరాధించే వారికి మాత్రమే నీ నిజస్వరూపం చూపించు.' సాక్షాత్తు భగవంతుడైన శ్రీకృష్ణుని కంసుడు చంపలేడని నమ్మలేకపోయింది. మాతృహృదయం కదా! తన నిజస్వరూపాన్ని ఉపసంహరించుకొని, బాలుని రూపం ధరించమని వేడుకొంది.

దేవకి భక్తి ప్రపత్తులకు సంప్రీతుడైన మహావిష్ణువు ఆమెతో 'దేవకీ! నువ్వు పవిత్రమూర్తివి. నీ పూర్వజన్మలో నా కోసం ఎంతో కాలం తపస్సు చేశావు. నీ తపస్సుకు సంతోషించి, ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకో మన్నాను. నేను నీకు పుత్రుడుగా జన్మించాలని కోరు కున్నావు. నే నందు కంగీకరించి, యీ జన్మలో పుత్రుడుగా జన్మించాను. నీ కిచ్చిన వరం జ్ఞాపకం చెయ్యడం కోసమే నా యీ రూపం చూపించాను. నేను సామాన్య శిశువుగా జన్మిస్తే, మహావిష్ణువు నీకు బిడ్డగా జన్మించాడని నీవు నమ్మ లేకపోవచ్చు' అంటూ వారు చూస్తూండగానే తన రూపాన్ని ఉపసంహరించుకుని, మామూలు శిశువుగా మారిపోయాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీకృష్ణుని గోకులానికి తీసుకురావడం

శ్రీకృష్ణుడు తనను గోకులంలో వున్న నందుని యింట వదిలిపెట్టి రమ్మన్నందువల్ల, వసుదేవుడు ఆ పసి బాలుని ఒక చిన్న గంపలో పెట్టుకుని బయలుదేరాడు. కానీ కారాగారం తలుపులు పెద్ద ఇనుప సంకెళ్ళతో బంధింపబడి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

వున్నాయి. రక్షకభటులు ఆయుధపాణులై అప్రమత్తంగా కాపలా కాస్తున్నారు. వీరి బారినుండి ఎలా తప్పించుకోవడం? అప్పుడే ఒక అద్భుతం జరిగింది! కారాగారం తలుపులకు వేయబడ్డ తాళాలు తాముగా వీడిపోయి, తలుపులు నిశ్శబ్దంగా తెరచుకున్నాయి. కాపలాభటులు గాఢనిద్రలో పడిపోయారు. ఆశ్చర్యంతో వసుదేవుడు ఆ పసికందును తలపై పెట్టుకుని బయలుదేరి, యమునానది సమీపానికి వచ్చాడు. అంతలో దట్టమైన మేఘాలు ఆవరించి కుండపోతగా వర్షం కురవసాగింది. తక్షణమే మహావిష్ణువు శయనించివున్న ఆదిశేషుడు, తన వేయి పడగలతో వసుదేవుడు, ఆతని తలపై బుట్టలో వున్న పసికందు తడిసిపోకుండా గొడుగులా ఆశ్రయం కలిగించాడు. అప్పుడు మరో అద్భుతం జరిగింది. వరదలతో ప్రవహిస్తున్న యమునానది రెండుగా చీలి, త్రోవ కల్పించింది. భగవంతుని లీలలను తలచుకొని ఆనందిస్తూ వసుదేవుడు గోకులం చేరి, తిన్నగా నందుడి యింట ప్రవేశించాడు. నందుడి భార్య యశోద గాఢనిద్రలో వుండటమూ, ఆమె ప్రక్కన అప్పుడే పుట్టిన చిన్నారి పాపనూ వసుదేవుడు చూశాడు. ఇంట్లోని వాళ్ళంతా గాఢనిద్రలో వున్నందున వసుదేవుని రాకను ఎవరూ గమనించలేదు. అతడు బాలకృష్ణుని యశోద ప్రక్కన పడుకోబెట్టి, యశోదకు పుట్టిన ఆడపిల్లను తీసుకుని యథాప్రకారం తన కారాగారానికి వెళ్ళిపోయాడు. కారాగారం చేరగానే, తలుపులు వాటంతట అవే మూసుకుపోయి, తాళాలు వేయబడ్డాయి. జరిగిన సంఘటనలు ఎవరికీ తెలియవు.

శిశువును చంపడానికి కంసుడు ప్రయత్నించటం

ఆ చిన్నారి శిశువు గుక్కపెట్టి ఏడవసాగింది. ఆ ఏడుపు విని కావలివాళ్ళు వెంటనే కంసుడి కీ వార్త చేర

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వేశారు. ఈ వార్తకోసమే నిద్రాహారాలు మాని వెయ్యికళ్ళతో వేచివున్న కంసుడు, తక్షణమే కారాగారానికేసి పరిగెత్తాడు. కంసుడి ముఖంలో కనిపించే క్రూరత్వం చూసి దేవకి సాక్షాత్తు ఆ యముడే వచ్చినట్లు భావించింది. ఆమె అతని కాళ్ళమీదపడి, 'అన్నా! ఈ చిన్నారి బాల నీకు కోడలు వరుసది. ఈమె ఆడపిల్లే కదా! నిన్నేం చేస్తుంది? నిన్ను చంపబోయేది మగబిడ్డ అనే కదా ఆకాశవాణి చెప్పింది. కాబట్టి యీ పసిపాపవల్ల నీ కేం భయంలేదు. నా బిడ్డల నందరినీ చంపేశావు. కనీసం యీ పాపనైనా వదిలిపెట్టు' అని మొరపెట్టుకుంది.

కానీ దేవకి మొరలు కంసుడిపట్ల బూడిదలో పోసిన పన్నీరే అయింది. దేవకి హత్తుకొన్న ఆ పసికందుని బలవంతంగా లాక్కున్నాడు. పాప కాళ్ళు పట్టుకుని ఒక బండ మీద బాదబోయాడు. కానీ యోగమాయ అయిన ఆ పాప

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అతడి పట్టునుండి విడిపించుకుని ఆకాశాని కెగిసింది. ఆమె అష్టభుజాలతో, వివిధాయుధాలతో దుర్గాదేవిగా కంసుణ్ణి చూసి అట్టహాసం చేస్తూ, 'మూఢుడా! నన్ను చంపడానికెందుకీ వ్యర్థ ప్రయత్నాలు? నిన్ను చంపడానికై పుట్టిన బిడ్డ యిప్పటికే మరో చోట పెరుగుతున్నాడు. పసికందులను చంపడం మాని నీ శత్రువును వెదకడం ప్రారంభించు' అంటూ అంతర్థానమైపోయింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

అష్టభుజ దుర్గను చూడగానే దుర్గాభక్తుడైన కంసుడి మనస్సులో చాలా మార్పు వచ్చింది. దేవకి యిలాంటి దేవ దేవికి జన్మ నిచ్చిందంటే ఆమె సామాన్య స్త్రీ కానేకాదు. దేవకీ వసుదేవులను బందీలను చేసి, బాధలు పెట్టినందుకు ఎంతో పశ్చాత్తాపపడ్డాడు. వెంటనే చెరసాల కెళ్ళి వారిని బంధవిముక్తులను చేసి, క్షమాపణలు చెప్పుకున్నాడు. వారి పాదాలు పట్టుకుని బ్రతిమాలాడు. దేవకీ వసుదేవులు ఉన్నత హృదయులు కాబట్టి అతడి దుష్కృతాలను మన్నించి వారి రాజ్యానికి వెళ్ళిపోయారు. కంసుడి హృదయం కూడా కాస్త తేలికపడింది.

మంత్రులు కంసుని పెడదారి పట్టించుట

కంసుడిలో ఒక పెద్ద బలహీనత వుంది. సజ్జనుల సాంగత్యంలో వున్నంత వరకూ మంచితనంగా నడుచుకుంటాడు. కాని వారిని వదలిపెట్టాక, దుష్టత్వానికి బానిస అవుతాడు. మరునాడు కంసుడు మంత్రులందరిని సమావేశ పరచి జరిగింది చెప్పాడు. ఈ మంత్రులంతా నరరూప రాక్షసులు కాబట్టి వారికి దేవతలంటే సహజద్వేషం వుంది.

వారు కంసుడితో, 'మహారాజా! మీ విరోధి యిప్పటికే జన్మించాడంటున్నారు. ఆ పసివానికి గట్టి సంరక్షణే వుంటుంది. ఆతడి జన్మస్థానం మధురకు చుట్టుప్రక్కనే వుండివుంటుంది. మనం తక్షణం పది రోజుల క్రితం పుట్టిన బిడ్డలందరినీ చంపెయ్యాలి. దేవతలకు ప్రియమైనవారు బ్రాహ్మణులే కాబట్టి, దేవతలు బ్రాహ్మణుల యింటనే అవతరిస్తారు. అందువల్ల బ్రాహ్మణులను నానాహింసలూ పెడదాం' అన్నారు. మంత్రుల యీ దురాలోచనలవల్ల అతడిలో వున్న కాస్త మంచితనం మటుమాయమైంది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మంత్రుల సలహాలను ఆమోదించి, వెంటనే వాటిని ఆచరణలో పెట్టమని రాక్షసులను పంపాడు. వాళ్ళు మహదానందంతో విచ్చలవిడిగా అప్పుడే పుట్టిన బిడ్డలను చంపుతూ, బ్రాహ్మణులను నానాహింసలూ పెడుతూ స్వైరవిహారం చేయసాగారు. ఈ దుష్కార్య ప్రతిఫలం, వేయిరెట్లయి అనతికాలంలో మృత్యురూపంలో వారిపై పడబోతోందని గ్రహించలేకపోయారు.

గోకులంలో పండుగ

యశోదకు యోగమాయ జన్మించినప్పుడు గోకులంలో అందరూ గాఢనిద్రలో వున్నందువల్ల వసుదేవుడు బిడ్డలను మార్చిన విషయం ఎవరికీ తెలియదు. వారు నిద్రనుంచి లేవగానే యశోద మగశిశువును ప్రసవించిందని విన్నారు. యశోద భర్త నందుడు గోకులానికి నాయకుడు కాబట్టి గోపగోపిక లంతా ఆ బిడ్డను చూడడానికి వచ్చారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ మహావిష్ణువు చిన్నారి బాలుడుగా యశోద ఒడిలో వున్నాడు. బ్రాహ్మణులు పుణ్యాహవచనాలు చదువగా, నందుడు అందరికీ ఖరీదైన బహుమానాలు యిచ్చాడు.

ఆ రోజు గోకులమంతా పెద్ద పండుగ చేసుకున్నది. వాడంతా పచ్చని తోరణాలతో శోభాయమానంగా తయారైంది. అదే సమయంలో వసుదేవుని మరో భార్య రోహిణి కూడా ఒక మగబిడ్డను కన్నది. ఆమె కంసుని బారినుండి తప్పించుకోవడానికి గోకులంలో రహస్యంగా వుంటూన్నది. రోహిణీ కుమారుడు గౌరవర్ణుడైతే యశోదానందనుడు నీలమేఘశ్యాముడుగా కనిపించాడు.

నందుడు మధురకు రావటం

నందుడు కంసుడి పాలెగాళ్ళలో ఒకడైనందువల్ల ప్రతి ఏటా విలువైన కానుకలు యివ్వడానికి మధురకు వెళ్ళేవాడు. అందుకే ఇప్పుడూ నందుడు కంసుని కలుసుకోడానికి వెళ్ళాడు. అక్కడ వసుదేవుడు నందుని కలిశాడు. ఇద్దరూ గాఢస్నేహితులు కాబట్టి ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని ఆనందంతో కబుర్లు చెప్పుకున్నారు. రోహిణిని, బిడ్డను తన వద్ద వుంచుకున్నందుకు ధన్యవాదాలు చెబుతూ, ఏమీ తెలియనట్లు యశోదాపుత్రుని బాగోగులు కూడా విచారించాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంతా కుశలమేనని విని తృప్తి చెందాడు. గోకులంలో ఏ క్షణంలోనన్నా సంక్షోభం కలుగవచ్చని ఎరిగిన వసుదేవుడు, నందుని ఆ వెంటనే గోకులానికి తిరిగి వెళ్ళ పొమ్మని ఒత్తిడి చేశాడు. ఆతని మాటలమీద గురివున్న నందుడు వెంటనే గోకులానికి పయనమయ్యాడు.

పూతన చంపబడటం

అప్పుడే పుట్టిన బిడ్డలందరినీ చంపడానికి పూనుకున్న కంసుడు, అందుకు ఎన్నో మార్గాలు చేపట్టాడు. పూతన అనే భయంకరమైన రాక్షసిని యిందుకోసం నియమించాడు. ఆమెకు ఏ రూపం కావాలంటే ఆ రూపం వచ్చే కామరూప శక్తి వుంది. ఆమె అందమైన యువతిగా రూపం మార్చుకుని, పసిపిల్లల కోసం గాలించసాగింది. అలా తిరుగుతూ గోకులానికి వచ్చింది. ఆ లావణ్యవతిని చూసి అందరూ ముగ్ధులయ్యారు. ఏ రంభో, ఊర్వశో అయి వుంటుందని, ఆమెను ఆప్యాయంగా పలుకరించారు. ఎవ్వరూ లేని సమయం చూసి, ఉయ్యాలలో వున్న చిన్ని కృష్ణుని ఎత్తుకుని విషపూరితమైన తన స్తనములనుండి పాలు పట్టించడానికి పూనుకుంది. కానీ దుష్టశిక్షణకు అవతరించిన పరంధాముని ఆమె చంపగలదా? చిన్నారి కృష్ణుడు పాలతోబాటు ఆమె ప్రాణాలను కూడా పీల్చసాగాడు.

విపరీతమైన బాధతో మెలికలు తిరిగిపోయింది పూతన. కానీ కృష్ణుడు ఏమీ ఎరుగనట్లు పాలు త్రాగసాగాడు. చివరి కామె భయంకరంగా కేకలువేస్తూ తన రాక్షసిరూపం ధరించి, మహావృక్షంలా కూలిపోయి, చచ్చిపోయింది. చిన్నారి కృష్ణుడు నిర్భయంగా ఆ రాక్షసి శరీరంపై గెంతులు వేస్తూ ఆడుకోసాగాడు. భయంకరమైన ఆమె అరుపులకు పరిగెత్తుకు వచ్చిన యశోద వెంటనే.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కృష్ణుణ్ణి తన ఒడిలోకి తీసుకుంది. బిడ్డకు పాలిచ్చి పడుకో బెట్టింది. ఏమీ జరుగనట్లే ఆ పసివాడు హాయిగా నిద్రపో సాగాడు. అప్పుడే అక్కడి కొచ్చిన నందుడు చిన్న కొండలా పడివున్న రాక్షసి కళేబరం చూసి దిగ్భ్రాంతి చెందాడు. నందునికి జరిగిన సంగతులు యశోద చెప్పింది.

ఘోరాపాయం నుంచి తన బిడ్డ రక్షింపబడినందుకు వారు భగవంతునికి ధన్యవాదా లర్పించారు. తమ చిన్నారి కృష్ణుడు సాక్షాత్తు ఆ భగవంతుడేననీ, దుష్టశిక్షణార్థం అవతరించాడనీ వారి కెలా తెలుస్తుంది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మరిద్దరు రాక్షసులు

చిన్నారి కృష్ణుడు దిన దిన ప్రవర్ధమానుడౌతూ, మూడునెలల ప్రాయు డయ్యాడు. బోర్లాపడి దోగాడడానికి ప్రయత్నిస్తున్నాడు. బోర్లాపడి మందహాసం చేస్తున్న బాల కృష్ణుని చూసి యశోద మురిసిపోయింది. దీనిని వేడుకగా చేసుకోవాలని గోపెమ్మలను చాలా మందిని యమునా తీరానికి తీసుకువెళ్ళి వేదమంత్ర ఘోషతో, మృదంగ తాళ వాద్యంతో బాలకృష్ణుడికి యమునలో మంగళస్నానం చేయించింది.

స్నానం తరువాత బాలకృష్ణుడు అలసటగా వున్నట్లు గమనించిన యశోద అతడిని ఉయ్యాలలో వేసి, ఎండగా వున్నందువల్ల, ప్రక్కనే వున్న బండి నీడలో మృదువుగా వుంచింది. తనతో వచ్చినవారిని చూసుకోవడంలో నిమగ్న

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మైంది. కాస్సేపటికి చిన్నారి కృష్ణుడు లేచి ఏడవసాగాడు. కానీ ఆ సందడిలో యశోదకు ఆ ఏడుపు వినబడలేదు. ఆమె రాలేదనే కోపంతో తన చిన్నారి కాళ్ళతో నేలను తన్న సాగాడు. ఏ మాశ్చర్యం! ఆ తన్నులకు బండి కంపించి పోయి, పెద్ద శబ్దంతో విరిగి పడిపోయింది. దాని యిరుసు విరిగిపోయింది. చక్రాలు విడిపోయాయి. బండిలో వున్న పాత్రలు, వాటిలోని పాలు, పెరుగు అన్నీ చెల్లాచెదరై పడ్డాయి.

యశోద పరుగెత్తుకుంటూ వచ్చింది. బాలకృష్ణుడు తన చిన్నారి పాదాలతో నేలను తన్నడంచేతనే బండి తునా తునక లయిందని చూసిన గోపబాలురు చెప్పినా పెద్దలకు నమ్మకం కలుగలేదు. ఏ భూతమో తన బిడ్డను ఆవహించిందని భయపడ్డ యశోద భూతవైద్యులను రప్పించి, మంత్రాలు వేయించింది. కాని చిన్నికృష్ణుడు మాత్రం ఎప్పటిలా ముసిముసి నవ్వులతో అందరిని మురిపించ సాగాడు. అసలు సంగతేమంటే కంసుడిచే పంపబడ్డ ఒక రాక్షసుడు ఆ బండిరూపంలో చిన్నారి కృష్ణుణ్ణి అపహరించుకుపోవడానికి సమయంకోసం అక్కడ వేచి వున్నాడు. కానీ లీలామనుష విగ్రహుడైన సర్వేశ్వరుని ముందా యీ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కుప్పిగంతులు! తన చిన్ని పాదాలతో ఒక్క తన్నుతో శకటాసురు డనే ఆ రాక్షసుణ్ణి యమపురికి పంపాడు.

ఒక రోజు యశోద చిన్నికృష్ణుని తన ఒడిలో వుంచుకుని లాలిస్తోంది. హఠాత్తుగా ఆ బిడ్డడు తను మోయలేనంత బరువెక్కిపోయినట్లు అనిపించింది. వెంటనే ఆమె పిల్లవాడిని క్రిందికి దించి, భగవంతుని ఆర్తితో ప్రార్థించి. యింటి పనుల్లో మునిగిపోయింది.

ఇంకొక రోజు కంసుని పంపున తృణావర్తు డనే రాక్షసుడు అక్కడి కొచ్చాడు. చిన్నికృష్ణుడు ఒంటరిగా వుండటం చూసి, గబాలున బాలుని పట్టుకుని పైకి లేచాడు. చాలా ఎత్తుకు తీసికెళ్ళి క్రిందకు పడేసి చంపాలనుకున్నాడు. వాడు పెద్ద సుడిగాలిగా మారాడు. గోకులమంతా ధూళితో నిండిపోయింది. యశోద పరిగెత్తుకెళ్ళి చూస్తే, కృష్ణుడు ఎక్కడా కనిపించలేదు. ఆమెకు దుఃఖం ముందుకొచ్చింది.

తృణావర్తుడు బాలకృష్ణుణ్ణి ఆకాశంలో చాలా ఎత్తుకు తీసుకెళ్ళాడు. క్రమంగా ఆ బాలుడు చాలా బరువైపోతున్నట్లు, తా నొక పెద్ద కొండను మోస్తున్నట్లు, ఇక ఏ మాత్రం భరించలేనని, ఆ బాలుణ్ణి వదిలివెయ్యాలని ప్రయత్నించాడు. కానీ ఆ బాలుడు అప్పటికే తన చిన్నారి చేతులతో రాక్షసుడి కంఠం గట్టిగా పట్టుకున్నాడు. తృణావర్తుడు ఆ పసిబాలుణ్ణి వదిలించుకోలేకపోతున్నాడు; అంత బరువునూ మొయ్యలేకపోతున్నాడు. చివరికి కృష్ణుడు తృణావర్తుని కంఠాన్ని నులిమి చంపేశాడు. వాడి కొండంత మృతశరీరం దభాలున నేలమీద పడ్డది. ఆ శరీరంపై చిన్నారి కృష్ణుడు ఆనందంతో ఆడుకుంటూ వుండటం గోపబాలురు చూసి తీసుకొచ్చేశారు. తన ముద్దుకృష్ణుని చూసుకుని పోయిన ప్రాణం తిరిగి వచ్చింది యశోదకు.

ఒకసారి యశోద పసివాడికి పాలు త్రాగిస్తోంది. పాలు త్రాగాక ఆవులించాడు బాలుడు. చిరునవ్వుతో లాలిస్తున్న యశోద ఆ బాలుడి నోట్లో చూసిన అద్భుతంతో దిగ్భ్రమ చెందింది. సూర్య చంద్రులు, నక్షత్రాలు, నదులు, వనాలు, పర్వతాలు - చరాచర ప్రపంచాన్నే ఆమె ఆ చిన్నారి నోటిలో గాంచింది. భయంతో చలించిపోయి, క్షణకాలం కళ్ళు మూసుకుంది. మళ్ళా కళ్ళు విప్పేటప్పటికి అంతా మామూలుగా వుంది. బాలుడు బోసినవ్వులతో మురిపిస్తున్నాడు. యశోద ఎంతటి ధన్యురాలో కదా!

పిల్లల నామకరణం

యాదవుల కులగురువు గర్గమహర్షి. నందుడు తమ బిడ్డలకు నామకరణం చెయ్యడానికి ఈయన్ను ఆహ్వానించాడు. యశోదానందులు, గోకులంలోని ప్రజలంతా మహర్షిని సాదరంగా ఆహ్వానించి, ప్రణామాలు చేశారు. ఈ నామకరణ సంస్కారం చాలా కోలాహలంతో చెయ్యరాదన్నాడు గర్గమహర్షి. ఎందుకంటే ఈ విషయం కంసుడి దృష్టికి వచ్చి, యిందులో ఏదో రహస్యం వుందనుకుని, చివరికి గర్గుని చంపడానికి కూడా అతడు జంకడు. అలాగేనని నందుడు నామకరణ మహోత్సవం జరిపించాడు. అప్పుడు గర్గుడు యిలా అన్నాడు: 'రోహిణీ కుమారుడు తన ముగ్ధమోహన రూపంతో అందరిని అలరిస్తున్నాడు. అందువల్ల యితనికి 'రాముడు' అని పేరు పెడదాం. ముందు ముందు యితడు అత్యంత శక్తిసామర్థ్యాలు చూపిస్తాడు కాబట్టి 'బలరాముడు' అందాం. వసుదేవుని, నందుడి కుటుంబాలను యితడు కలిపినందువల్ల 'సంకర్షణుడు' అనీ అందాం.

'యశోదానందుడు ముద్దులు చిందే నీలమేఘ శ్యాముడు. అందువల్ల యితనికి 'కృష్ణుడు' అని నామకరణం చేస్తున్నాను. ఇతడు మానవాళిని ఉద్ధరించడానికి అవతరించిన జగద్రక్షకుడు కాబట్టి ఎనలేని ఆనంద సౌభాగ్యాలు కలుగుతాయి. బిడ్డలను జాగ్రత్తగా చూసుకోండి.'

తరువాత వారి నందరిని ఆశీర్వదించి గర్గుడు వెళ్ళిపోయాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలకృష్ణుని చిలిపి చేష్టలు

బలరామకృష్ణులు దినదిన ప్రవర్థమానులవుతున్నారు. ఇద్దరూ దోగాడుతూ అన్నిచోట్లా తిరిగేవారు. వారి కాలి గజ్జల ధ్వనులు అన్నిచోట్లా మ్రోగుతుండేవి. ఆ సవ్వడులు యింటివారికి మహదానందం కలుగజేసేవి. గోపస్త్రీలు ముద్దు గొలిపే యీ బిడ్డలను చూసి 'చూడు! ఈ చిన్నారులు ఎలా దోగాడుతున్నారో' అంటూ మురిసిపోయేవారు. కోడెదూడల తోకలు పట్టుకుని వాటి వెంబడి పరుగెత్తేవారు. భయపడ్డట్లు నటించేవారు. వెంటనే గోపెమ్మలు వారికి సహాయపడేవారు. అంతా విరగబడినవ్వి ఆనందించేవారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri



ఇలా కాలం గడవసాగింది. బలరామకృష్ణులు బాగా ఎదిగారు. తోడిబాలురతోగూడి చిలిపిచేష్టలు ప్రారంభించారు. ఈ చిలిపిచేష్టలే గోపెమ్మల హృదయాలను చూరగొన్నాయి. ఈ నాటికీ కృష్ణుని చిలిపిచేష్టలంటే విరగబడి వింటారు భక్తులు. గోపెమ్మల యిళ్ళలో కృష్ణుడు చేసే దుండగాలను యశోద వద్దకు వచ్చి వారు మొరబెట్టుకునేవారు. ఒకామె యశోదతో 'తల్లీ! నిన్నటి రోజు ఉదయం నీ కృష్ణుడు మా యింటికి వచ్చాడు. నేను పాలు పితకడానికి వెళ్ళేటప్పటికే కృష్ణుడు కట్టివుంచిన దూడను విప్పి వదలడంతో దూడ పాలనంతా త్రాగేసింది. నేను వెనుదిరిగి చూస్తే ఈ కొంటెవాడు ముసిముసిగా నవ్వుతూ వినోదాన్ని చూస్తున్నాడు. పట్టుకోవాలని ప్రయత్నిస్తే, మరో యింటికి పారిపోయాడు' అంటూ ఫిర్యాదు చేసింది.

ఇంతలో మరొక గోపెమ్మ 'నీ చిన్నికృష్ణుడు దొంగతనాలు చెయ్యడంలో మొనగాడమ్మా! మా యింట్లో వెన్న, పెరుగు దొంగిలించడానికి ఎన్నో కిటుకులు కనిపెట్టాడు. కొంత తను తిని మిగిలినది స్నేహితులకు పంచిపెడతాడు. వెన్న కుండలు అందకపోతే, రాళ్ళు రువ్వి వాటిని పగులగొడతాడు. తన స్నేహితులతో ఆ పగిలిన కుండల క్రింద నిలబడతాడు. ఆ కుండల నుండి పడే వెన్న, పెరుగులను తింటాడు' అన్నది. ఈ లోపు మరో గోపెమ్మ 'కృష్ణుడు మా యింట్లో ఏదీ కాజెయ్యకూడదని నేను చాలా జాగ్రత్తగా వున్నాను. అందువల్ల నిద్రపోతున్న మా పాపను గిల్లి పారిపోయాడు. పాప ఏడవడం చూసి ముసి ముసి నవ్వులు చిందిస్తున్నాడు' అంది.

ఇంకొక గోపెమ్మ 'నేను వెన్నను, పెరుగును ఉట్టి మీద ఎత్తులో వుంచాను. కృష్ణ బలరాములు వచ్చి, దాన్ని అందుకోడానికి విఫలప్రయత్నం చేశారు. ఇంట్లో వున్న పలకలను ఒకదాని మీద ఒకటి పేర్చారు. అప్పుడూ అందలేదు. చివరకు బలరాముని వీపుమీద కృష్ణుడు ఎక్కి ఉట్టిలో వున్న వెన్ననంతా కాజేశారు. నేనప్పుడు యింట్లోకి అడుగు పెడుతున్నాను. వెంటనే కృష్ణుణ్ణి పట్టుకున్నాను. కాని అతడు కొంచెం కూడా భయపడలేదు. 'నా యింట్లోని వెన్నను నేను తింటే అడగడానికి నువ్వెవరవు?' అన్నట్లు నన్ను తినేసేలా చూశాడు.

ఇలా గోపెమ్మలంతా చిన్నికృష్ణుని గురించి నానా ఫిర్యాదులు యశోదకు చేశారు. కానీ యీ చిలిపి చేష్టలకు వారికి కోపం రాలేదు సరికదా, ఎంతో ఆనందం కలిగింది. కృష్ణుడు ఒక మారుమూల నిలబడి ఆ ఫిర్యాదులు వింటూ, వేడుకగా చూస్తున్నాడు. లీలామానస విలాస పురుషుడు కదా!

యశోద కోపంతో కృష్ణుణ్ణి చూసింది. వెంటనే కృష్ణుడు కన్నీరు కార్చసాగాడు. కృష్ణుడు ఏడిస్తే ఎవరైనా భరించగలరా? మరుక్షణం యశోదమ్మ పరిగెత్తుకుంటూ 'నా చిట్టితండ్రి, నా బాబు' అంటూ పొదివిపట్టుకుంది. చిన్ని కృష్ణుని ముద్దులొలికే ముఖకవళికలు, అమాయకమైన కళ్ళు, ముగ్ధమోహనమైన చిరునవ్వు, గోపికల హృదయాలను శాశ్వతంగా ఆక్రమించేశాయి.

కృష్ణుడు యశోదకు విశ్వరూపం చూపించుట

ఒకరోజు కృష్ణుడు తన స్నేహితులతో యింటి ముంగిట ఆడుకుంటున్నాడు. యశోదమ్మ యింటి పనులలో మునిగివుంది. అప్పుడు బలరాముడు పరిగెత్తుకుంటూ యశోదవద్ద కొచ్చి, 'అమ్మా! అదిగో, అటు చూడు. కృష్ణుడు మన్ను తింటున్నాడు' అన్నాడు. యశోద ఆ మాటలు నమ్మలేదు. స్నేహితులు కూడా 'ఔనమ్మా! మేమంతా ఎంత వద్దన్నా కృష్ణుడు మన్ను తిన్నాడు' అన్నారు. యశోద సహనం కోల్పోయింది. ఇంటి నిండా కావలసినంత తినుబండారాలు వున్నప్పుడు మట్టి నెందుకు తినాలి? అనుకుంటూ పరిగెత్తుకెళ్ళి కృష్ణుని పట్టుకుంది. ఎడంచేత్తో అతడిని పట్టుకుని, కుడిచేతిని కొట్టడానికన్నట్లు పైకెత్తి, 'నీ దుడుకుతనం మితిమీరుతోంది. ఎందుకు మన్ను తిన్నావు? బలరాముడు కూడా చూశాడటగా!' అని అడిగింది. కృష్ణుడు ససేమిరా ఒప్పుకోలేదు. 'లేదమ్మా! నేను మన్ను

Sri Vidyabharati Book Centre, Gangtok

CC-O. In Public Domain. Digitized by eGangotri

తినలేదు. వాళ్ళంతా అబద్ధాలాడుతున్నారు. కావాలంటే నా నోట్లో చూడు' అన్నాడు.

'ఏదీ నీ నోరు తెరు' అంది యశోద. తల్లి అలా అడగ్గానే లీలామానస విలాసపురుషుడు తన భక్తులను ఆహ్లాదపరచడానికి అవతరించిన గోపాలుడు తన నోరు తెరిచాడు.

యశోద కృష్ణుని నోటిలో ఏం చూసింది?

ఆ చిన్నారి నోటిలో యశోద ఈ ప్రపంచం, సూర్య చంద్రులు, నదీనదాలు, సముద్రాలు, నక్షత్రాలు, పర్వతాలు - చరాచరజగత్తు చూసి దిగ్భ్రమ చెందింది. గోకులాన్నంతా ఆ బోసి నోటిలో కాంచింది. ఆమె తాను నిలబడి కృష్ణుని నోటిలో చూస్తున్న దృశ్యం కూడా చూసింది. అంతటి చిన్న నోటిలో యీ చరాచర జగత్తు కనిపించడమా! ఏ మాత్రం నమ్మశక్యం కాలేదు. కాని కళ్ళముందే కనిపిస్తోంది! భయాశ్చర్య సంభ్రమాలతో 'ఇదేం మాయ? నేను కల గంటున్నానా? యిది. నిజమేనా?' అనుకోసాగింది.

తర్వాత యిలా అనుకుంది: 'నేను కలగనటంలేదు. నేను చూస్తున్నదంతా నిజమే. గర్గమహర్షి చెప్పినట్లు యీ బాలుడు మహిమాన్వితుడే.' ఇలాటి తలంపులతో తుదకు ఆమె ఓ నిర్ణయాని కొచ్చింది. ఆమె సంపూర్ణ శరణాగతురాలై తన కుమారుని రక్షించమని భగవంతుని ప్రార్థించింది.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

యశోద కృష్ణుని రోటికి కట్టుట

ఒకసారి యశోద పెరుగు చిలుకుతోంది. అలా చిలుకుతూ చిన్నారి కృష్ణుని కొంటెపనులు జ్ఞప్తికి తెచ్చుకొని, వాటిని పాటలుగా పాడుకొని ఆనందించసాగింది. అప్పుడు కృష్ణుడు నిద్రపోతున్నాడు. కాస్సేపటికి నిద్రలేచి ఆకలిగా వున్నందువల్ల అమ్మదగ్గర కెళ్ళి 'అమ్మా! ఆ చిలకడం ఆపి నన్ను గమనించు. ఆకలి వేస్తోంది' అని, చెప్పినట్లు కవ్వం పట్టుకున్నాడు.

యశోద చిరునవ్వుతో అతణ్ణి ఒడిలోకి తీసుకుని అన్నం తినిపించసాగింది. కానీ తను కాచడానికి పొయ్యి మీద పెట్టిన పాలు బాగా కాగి అడుగు మాడుతున్న వాసన వచ్చింది. వెంటనే కృష్ణుని వదిలి, వంటింటికి పరుగు తీసింది. అమ్మ సగంలో వెళ్ళిపోయిందనే కోపంతో ఒక రాయితో పెరుగుకుండను పగులగొట్టాడు. అందులో నుంచి తన చిన్నారి చేతులతో నిండుగా వెన్న తీసుకుని ఏడుస్తున్నట్లు నటిస్తూ గదిలో మూలలోవున్న రోలుమీద కూర్చుని వెన్న తినసాగాడు.

యశోద తిరిగి వచ్చి చూస్తే కుండ పగిలి పెరుగు, వెన్న చెల్లాచెదరై పడి వున్నాయి. దాపుల్లో కృష్ణుడు కనబడ లేదు. ఇదంతా కృష్ణుడి చేష్టే అని ఆమెకు తెలుసు. చేతిలో చిన్న కర్రను పట్టుకుని, కృష్ణుని వెతికి అతడిని పట్టుకోబోయింది. అమ్మ కోపంతో తనకోసం వస్తుందని ఎదురుచూస్తున్న కృష్ణుడు, ఆమెను చూడగానే పరుగెత్తాడు. యశోద కూడ అతనివెంట పరుగు తీసింది. కొంతదూరం పరుగెత్తాక కృష్ణుడు, ఆమెను తన్ను పట్టుకోనిచ్చాడు. తన తప్పును ఒప్పుకుంటున్నట్లు కంట తడిపెట్టాడు. అంతే, యిక కొట్టడానికి మనసు వస్తుందా యశోదకు? కర్రను దూరంగా విసిరేసి మందలించింది. 'నీ కొంటె పనులు హద్దు మీరుతున్నాయి. నువ్వెక్కడికీ వెళ్ళకుండా ఈ రోటికి కట్టేస్తాను' అంటూ తాడు తీసుకొంది. కట్టడానికి ప్రయత్నిస్తే, తాడు కాస్త చిన్నదయింది. ఆ తాడుకు యింకొక తాడు జోడించినా కూడ చాలలేదు, మళ్ళీ యింకో తాడు తీసుకుని జోడిస్తే అదీ చాలలేదు. విసుగెత్తిపోయింది యశోదకు. ఇంట్లోని తాళ్ళన్నీ తీసుకువచ్చినా, కృష్ణణ్ణి కట్టడానికి అవీ చాలలేదు. యశోద పడుతున్న యాతనలు చూసి గోపిక లందరూ నవ్వుకోసాగారు. ఇక యశోద మాత్రం ఏం చేస్తుంది పాపం? తనూ వాళ్ళతో జతకలపి నవ్వసాగింది.

అమ్మ అలసిపోయింది. పాపం ముచ్చెమటలు పట్టాయనుకుని కృష్ణుడు తనను కట్టడానికి అనుమతించాడు. యశోద కృష్ణుని రోటికి కట్టి, యింటి పనులు చూసుకోసాగింది.

పరిష్కరించలేని జటిల సమస్యలు ఎదురైనప్పుడు, భగవంతుని శరణు వేడటమే సర్వశ్రేయస్కరం. యశోద కూడా అదే చేసింది. బాలగోపాలుడు మళ్ళీ తన మాయా ప్రభావాన్ని యశోదపై చూపించాడు. యధాప్రకారం బాల కృష్ణుడుగా కనిపించాడు. కలలో గాంచినది మేలుకోగానే మరచిపోయినట్లుగా యశోద కూడా యీ సంఘటనను పూర్తిగా మర్చిపోయింది. మళ్ళీ కృష్ణుని తన ఒడిలో తీసుకుని లాలించసాగింది.

రెండు సాలవృక్షాలను వ్రేళ్ళతో పెకలించటం

కృష్ణుడు ప్రశాంతంగా కూర్చున్నాడు. రోటికి కట్టివేయబడినందున, అటూ యిటూ వెళ్ళలేకపోతున్నాడు. దోగాడుకుంటూ మెల్లగా గదిబైటి కొచ్చాడు. రోలును తనతో యీడ్చుకుంటూ యింటి ఆవరణలో వున్న తోటకేసి దారి తీశాడు బయట పిల్లలు ఆడుకుంటూ కనబడ్డారు. కాని తనని యిలా చూస్తే వాళ్ళు హేళన చేస్తారనుకున్నాడు. కాబట్టి తోటలో కెళ్ళాడు. రెండు పెద్ద సాలవృక్షాలు కనబడ్డాయి. వెంటనే చక్కని ఆలోచన కలిగింది. రెండు సాల వృక్షాల మధ్యగా తను వెళితే, రోలు వాటి మధ్య ఇరుక్కుపోతుంది. అవి దాదాపుగా అతుక్కున్నట్లుగా వున్నాయి. వాటి మధ్య రోలును యిరికించి తను తాడును బలంగా లాగితే, అది తెగి, తను బంధవిముక్తుడౌతాడు. ఇలా ఊహించి, తాడును బలంగా లాగాడు. తాడు తెగిపోలేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇంకా గట్టిగా లాగాడు. అప్పుడు ఆ రెండు వృక్షాలు వ్రేళ్ళతోసహా పెకలించుకుని పెద్ద శబ్దంతో క్రిందపడ్డాయి.. వాటినుండి తేజస్వులైన దేవత లిద్దరు బైటికి వచ్చారు. వాళ్ళు కృష్ణుడికి పాదాభివందనంచేసి 'మేం కుబేరుని పుత్రులం. మా తప్పిదానికి నారదుడు మమ్మల్ని శపించాడు. ఆ శాపంతో మేం వృక్షా లయ్యాం. నీ పవిత్ర స్పర్శవల్ల మాకు శాపవిముక్తి కలిగింది' అంటూ వెళ్ళిపోయారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వృక్షాల ఫెళఫెళ ధ్వనులు విని యశోద పరిగెత్తు కుంటూ వచ్చింది. అంత పెద్ద రోలును యీ పసివాడు ఎలా యింతదూరం యీడ్చుకు వచ్చాడని ఆశ్చర్యపోయింది. అంత మహావృక్షాలు విరిగిపడ్డా ప్రాణాపాయం లేక తప్పించుకున్నాడు కృష్ణుడు. ఇవన్నీ కృష్ణలీలలని ఆమె కెలా తెలుస్తుంది? కృష్ణునికి కట్టిన తాళ్ళను విప్పి ఒడిలో వుంచు కుని ప్రేమతో లాలించసాగింది.

పళ్లమ్ముకునే మహిళ

ఒకనాడు కృష్ణుడు బలరాముడితో పాటు వీధిలో ఆడుకుంటున్నాడు. అప్పుడు 'పళ్లమ్మోపళ్లు, నేరేడుపళ్ళు' అన్న పిలుపు వినబడింది. వెంటనే కృష్ణుడు పళ్ళు కొనాలని వెళ్లాడు. కాని చేతిలో డబ్బులు లేవు. ఇంట్లోనుంచి తన మృదువైన చేతులనిండా ధాన్యం తీసుకుని పరిగెత్తుకొచ్చాడు. మధ్యలోనే చాలా ధాన్యం గింజలు చేతుల్లోంచి జారి పోయాయి. పళ్ళమ్మి వద్దకొచ్చి 'అమ్మా! యీ ధాన్యం తీసుకుని పళ్ళివ్వు' అన్నాడు. అతని ముగ్ధమోహనరూపు



Vidyabharathi Book Centre, Shringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చూసి, కాలి మువ్వల రవళిలో ఆహ్లాదంచిపోయి ఆమె 'నా బంగారు నాయనా! నువ్వు ధాన్యానికి బదులు పళ్ళకోసం వచ్చావా! నీ చేతిలోని గింజలన్నీ దారివెంబడి పడిపోయాయి. పోనీలే, నీకు కావలసినన్ని పండ్లు తీసుకో' అంటూ రెండు చేతులనిండా పళ్ళు అందించింది. బాలగోపాలుడు మిగిలిన ధాన్యంగింజలు ఆమె గంపలో పడేసి పళ్ళు తీసుకుని వెళ్ళిపోయాడు. ఆమె యింటికెళ్ళి, గంపలోకి చూసి తన్ను తాను నమ్మలేకపోయింది. ధాన్యం గింజలన్నీ రత్నాలుగా మారి వున్నాయి. కృష్ణునికి భక్తి ప్రపత్తులతో అర్పించిన ప్రతిదీ వెయ్యిరెట్లు పెంపొంది, అర్పించిన వారికి తిరిగి వస్తుందని యీ అద్భుతం ద్వారా కృష్ణుడు మనకు చూపించాడు.

బృహద్వనం నుండి బృందావనం వరకు

ఒకసారి నందుడు యాదవుల నందరినీ సమావేశపరచి కృష్ణుని సంరక్షణ విషయంగా వారితో ఆలోచించాడు. గోకులంలో జరిగిన అమానుష సంఘటనలు, హఠాత్తుగా ఘోరరాక్షసులు రావడం, వాళ్ళు అయోమయంగా చావడం నందునిలాంటి పెద్దలకు కలవరం కలిగించాయి. అప్పుడు వారిలో వృద్ధుడైన ఉపనందుడు యిలా అన్నాడు: "భగవంతుని కృపవల్లనే మన కృష్ణుడు ఎన్నో ఆపదలనుండి తప్పించుకున్నాడు. ఈ ఆపదలు ముగిసాయని ఎలా చెప్పడం? మనం వేరే చోటికి తరలిపోవడం మంచిది. గోవర్ధనపర్వతం దరిదాపుల్లో బృందావనమనే రమ్యమైన ప్రదేశం వుందని విన్నాను. దాని చుట్టూవున్న దట్టమైన అరణ్యాల్లో మన పశువులకు కావలసినంత మేత లభిస్తుంది. మన మక్కడికి వెళ్ళిపోతే ఏం?"

ఉపనందుడి సలహా అందరికీ నచ్చింది. మరునాడు తమ ఆస్తిపాస్తులతో వారు బృందావనానికి వెళ్ళిపోవాలని తీర్మానించుకున్నారు.

తమ సామగ్రి నంతా బండ్లలోకి ఎక్కించారు. వయస్సు మళ్ళినవారు బండ్లలో కూర్చున్నారు. పిల్లలు స్త్రీలు కూడా బండ్లలో కూర్చున్నారు. ఢంకాలు, భేరీలు మ్రోగించుకుంటూ ప్రయాణం మొదలుపెట్టారు. అందరూ నూతన వస్త్రాలు ధరించారు. ఎక్కడో మహోత్సవం జరుపుకోవడానికై వారు వెళుతున్నట్లుగా వుంది. చాలా దూరం ప్రయాణించాక వారు బృందావనం చేరారు. గోవర్ధన పర్వతం, యమునానదీ తటములతో, పచ్చిక బయళ్లతో కూడిన ఆ వన ప్రదేశం వారిని ఎంతగానో ఆకర్షించింది. బలరామ కృష్ణులు చిలిపి చేష్టలతో అందరినీ ఎప్పటిలా మురిపింపచేశారు.

బలరామకృష్ణులు కాస్త పెరిగి పెద్దయినందువల్ల ఆవులను మేపడానికి పంపబడ్డారు. ఊరి బైట స్నేహితులతో బాగా ఆడుకోవచ్చు కాబట్టి వారికి యీ పని ఎంతగానో నచ్చింది. వారు ఆవుదూడలతో పాటు, ఆటవస్తువుల నెన్నిటినో తమవెంట తీసుకుపోయేవారు. బృందావనం నెమళ్లతో నిండివుంది. కృష్ణుడు పిల్లనగ్రోవి ఊదడం, ఆ మృదుమధుర రవళికి అవి తమ పింఛాలు విప్పి ఆనందంతో నాట్యం చెయ్యడం చూసేవారికి కన్నుల పండువగా వుండేది. బలరామకృష్ణులు కూడా లయబద్ధంగా నాట్యమాడేవారు. మురళీరవం, మువ్వల సవ్వడులు స్నేహితులను ఉల్లాసపరిచేవి.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వత్సాసుర, బకాసురుల వధ

ఒకనాడు బలరామకృష్ణులు యమునా తీరంలో స్నేహితులతో పశువులు మేపుకుంటూ వున్నారు. అప్పుడు వత్సాసురుడనే రాక్షసుడు కృష్ణుని చంపడానికి వచ్చాడు. వాడు ఒక దూడ రూపంలో ఆవులమందలో కలిసిపోయాడు. కాని, కృష్ణుని దృష్టి నుండి తప్పించుకోగలడా? కృష్ణుడు బలరాముడికి సైగచేస్తూ, యధాలాపంగా ఆ దూడ వెనుక కాళ్ళు రెంటినీ గట్టిగా పట్టుకుని గిరగిర త్రిప్పి ఒక మహా వృక్షానికి బాదాడు. ఆ తాకిడికి రాక్షసుడు తన నిజ స్వరూపంతో చచ్చిపడ్డాడు. వాడి కొండంత శరీరం చూసి గోపబాలురు ఆశ్చర్యపడ్డారు. కృష్ణుని పరాక్రమాన్ని మెచ్చుకున్నారు.

మరో రోజు బలరామకృష్ణులు ఉదయమే తమ చలిదిమూటలతో ఆవులు తోలుకుని వెళ్ళారు. మధ్యాహ్నానికి ఆవులకు నీరు పట్టించడానికి నదికి తీసుకువెళ్ళారు. వారూ దప్పిక తీర్చుకుని లేచేసరికి, ఒక రాక్షస బకం తన పెద్ద వాడి ముక్కుతో తమకేసి రావడం చూశారు. క్షణంలో అది నోరు తెరిచి కృష్ణుని మ్రింగేసింది. బలరాముడు, గోపబాలురు నిర్ఘాంతపోయారు. ఇంతలో కొంగ నోట్లో కెళ్ళిన కృష్ణుడు అగ్నిపుంజంగా మారి దాని గొంతును దహించసాగాడు. ఆ వేడిమికి తట్టుకోలేక బకుడు కృష్ణుని కక్కేశాడు. అమాయకునిలా నవ్వుకుంటూ కృష్ణుడు బయటికి వచ్చాడు. బకుడు కోపంతో తన వాడిముక్కుతో

Sri Vidyabharathi Book Centre

CC-O. In Public Domain. Digitized by eGangotri

పొడుస్తూ కృష్ణుని ఎదిరించాడు. వాడు కొంగ రూపంలో వున్న ఒక ఘోరరాక్షసుడు. కృష్ణుడు దాని పొడుగాటి వాడి ముక్కును పట్టుకుని రెండుగా చీల్చి చంపేశాడు. గోప బాలురు పరమ సంతోషంతో గంతులు వెయ్యసాగారు.

Sri Vidyabherathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అఘరాక్షసుని వధ

మరోనాడు కృష్ణుడు గోపబాలురతో వన భోజనానికి వెళ్ళా లనుకున్నాడు. పెందలకడనే శంఖం పూరిస్తూ అందరినీ నిద్రలేపి వనభోజనం విషయం చెబితే, వారంతా ఉత్సాహంతో అంగీకరించారు. పశువుల మందను వెంట బెట్టుకుని అనేక ఆటవస్తువులను సేకరించుకుని బయల్దేరారు. కుండలనిండా పెరుగు, వెన్న, అన్నం, యితర భక్ష్యాలు తీసుకున్నారు. కృష్ణుణ్ణి తమ ప్రియ నాయకుడిని చేసి ఎన్నో ఆటలు ఆడారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆ సమయంలో పూతన తమ్ముడైన అఘాసురుడు అక్కడికి వచ్చాడు. పిల్లలు సంతోషంతో ఆడుకోవడం చూసి వాడికి ఒళ్లుమండిపోయింది. 'అదిగో, నెమలి ఫించంతో, చేతిలో పిల్లనగ్రోవిని పెట్టుకున్న అర్భకుడేగదా నా సోదరిని చంపాడు. నే నిప్పుడే అతణ్ణి చంపి, ప్రతీకారం తీర్చుకుంటాను' అనుకుంటూ పెద్ద కొండచిలువ ఆకారం ధరించాడు. దాని పొడవు ఎనిమిదిమైళ్ళు, ఘనం ఓ పర్వతంలా వుంది. ఇలాంటి ఘోరరూపం ధరించి ఆ సర్పం దారికడ్డంగా తన నోరు తెరిచి పడుకుంది. దాని నోరు సువిశాలమైన గుహలా, కళ్లు మెరుస్తున్న వెలుతురు పుంజాలుగా కనిపించాయి. నోటిలోపల అంతా గాఢాంధ కారం.

గోపబాలురు దూరంనుండి యీ కొండ చిలువను చూచి, అదొక విశాలమైన గుహగా భావించారు వారు యిలా అనుకున్నారు. 'మన ముందు కనిపిస్తున్న యీ గుహ లాంటిది నిజంగా గుహేనా? లేకపోతే కొండచిలువా? బహుశా కొండచిలువ ఆకారంలోవున్న గుహే అయి వుంటుంది.'

గోపబాలురకు దానిలో కెళ్లి పరీక్షించి చూడాలన్న కుతూహలం కలిగింది. అది కొండచిలువే అయిన పక్షంలో తమ నాయకుడైన కృష్ణుడు దాన్ని చంపేస్తాడని వారికి దృఢనమ్మకం. అందువల్ల ధైర్యంగా వారు దాని నోట్లోకి వెళ్ళిపోయారు. అది ఒక ఘోర రాక్షసుడని, తనను చంప డానికి వచ్చాడని కృష్ణునికి బాగా తెలుసు. అయితే గోప బాలుర్ని వారించడానికి ముందే వాళ్ళు చప్పట్లుకొడుతూ, కేరింతలు పెడుతూ లోనికి వెళ్ళిపోయారు. కృష్ణుడు మాత్రం మిగిలాడు. తాను కూడా లోని కెళ్ళాలా, వద్దా! క్షణం యోచించి, లోనికి వెళ్లాడు. లోపలి కెళ్లగానే సర్పం నోరు మూతపడింది. అప్పుడు తన శరీరాన్ని పెంచి, ఆ సర్ప రాక్షసుడి శ్వాసమార్గాన్ని పూర్తిగా మూసేశాడు కృష్ణుడు. పాప మా కొండచిలువ శ్వాస పీల్చలేక అటు యిటు కొట్టు కుని ప్రాణాలు విడిచింది. గోపబాలురంతా దాని కడుపు నుంచి వెలువడ్డ విషవాయువును పీల్చి, అప్పటికే మూర్ఛ పోయారు. కాని కృష్ణుని స్పర్శమాత్రాన వారు మూర్ఛ నుండి తేరుకొని కొండచిలువ నోటినుండి బయటికి వచ్చారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బ్రహ్మదేవుడు కృష్ణుని పరీక్షించుట

కృష్ణుడు గోపబాలురిని మృత్యుముఖం నుండి తప్పించి, యమునా తీరానికి తీసుకువచ్చాడు. 'ఒరేయ్! ఇప్పటికే చాలా పొద్దుపోయింది. చాలా ఆకలి వేస్తోంది. రండి రండి! చక్కగా వనభోజనం చేద్దాం' అంటూ పిలిచాడు. కృష్ణుడు మధ్య కూర్చుంటే అందరూ అతని చుట్టూ కూర్చుని తాము తెచ్చుకున్న వివిధ భక్ష్యాలను తినసాగారు. ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ, తమాషాలాడుతూ, ఒకరి నొకరు వెక్కిరించుకుంటూ తినసాగారు. ఈ దృశ్యాన్ని మనం ఊహించుకోగలిగితే? మనం రోజూ భగవంతుడికి నైవేద్యం అర్పిస్తాం కదా! ఇక్కడ సాక్షాత్తు భగవంతుడు చేతిలో అన్నంముద్ద పట్టుకుని గోపబాలుర మధ్య - తమాషాలాడుతూ ఉల్లాసంగా తింటున్నాడు ఎంత ధన్యులో కదా గోపబాలురు!

ఇలా గోపబాలు రంతా కృష్ణుడు చేసే పరిహాసాలను విని ఆనందిస్తూ, గోవుల విషయం పూర్తిగా మరిచిపోయారు. వారికి సమీపంలో మేస్తున్న గోవులు మెల్ల మెల్లగా అడవిలోకి వెళ్ళిపోయాయి. చివరకు ఒక బాలుడు గోవులు కనిపించకపోవడం హఠాత్తుగా గమనించి గట్టిగా కేకలు పెట్టాడు. గోపబాలురు కలవరపడ్డారు. కృష్ణుడు వారిని ఓదారిస్తూ 'మీరేం కంగారుపడకండి. దీనివల్ల మన ఆనందం విషాదం కాకూడదు. మీరు భోజనం చేస్తూ వుండండి. నేను వెళ్ళి చిటికెలో గోవులని తోలుకు వస్తాను' అంటూ బయలుదేరాడు. అతని చేతిలో అన్నంముద్ద అలానే వుంది.

బ్రహ్మదేవుడు బృందావనంలోని ఈ అద్భుత బాలుని గురించి చాలా విన్నాడు. కృష్ణుని శక్తిసామర్థ్యాలు పరీక్షించాలని, గోవులను దాచేశాడు. కృష్ణుడు ఎంత వెదకినా గోవులు కనిపించలేదు. తిరిగి స్నేహితుల వద్ద కెళ్ళాడు. ఆశ్చర్యం! మిత్రులు కూడా కనిపించలేదు. ఎవరో తనను ఆటపట్టిస్తున్నారని గ్రహించిన కృష్ణుడు, క్షణం కళ్ళుమూసి, ధ్యానించాడు. ఆతడు సాక్షాత్తు భగవంతుడు కదా! క్షణంలో అంతా అర్థమైపోయింది. 'ఇదంతా బ్రహ్మ పనా? నేను అతణ్ణే ఆటపట్టిస్తాను' అనుకుని, కనిపించకపోయిన గోపబాలురను, గోవులను తననుండే సృష్టించాడు. అతడి నుండి గోవులు, గోపబాలురు క్షణంలో పుట్టుకువచ్చారు. బ్రహ్మ సృష్టించిన గోవులు, గోపబాలురలో, తాను సృష్టించిన గోవులు గోపబాలురలో ఎవరూ ఎలాంటి భేదం చూడలేకపోయారు.

ఇదొక పెద్దతమాషా! గోవులూ తానే, గోపబాలురూ ఆటవస్తువులూ తానే అయిన కృష్ణుడు, అచ్చం వారందరిలాగే నటిస్తున్నాడు. జగన్నాటక సూత్రధారికి యిదొక గొప్ప విషయమా ఏమిటి?

ఇలా కృష్ణుడు వివిధరూపుడై బృందావనం చేరుకున్నాడు. మురళీరవళి, గజ్జెల సవ్వడి విన్న గోపెమ్మలు తమ బాలురను అందుకోవడానికి ముందు కెళ్ళారు. వారి వద్ద యిప్పుడుంటున్న బిడ్డ లందరు తాము కన్నవారు కారని వారికి తెలియదు. ఆ బిడ్డలను లాలించడంలో వారి కెప్పుడూ లేని ఆనందం కలిగింది. తామంతా కృష్ణునే లాలిస్తున్నారని వారి కెలా తెలుసు?

ఇలా ఒక సంవత్సర కాలం గడిచింది. తన పన్నాగం ఎలా పని చేస్తున్నదో తెలుసుకోవడానికి బ్రహ్మ మళ్ళీ బృందావనం వచ్చాడు. గోవులు, గోపబాలు రందరు యథాప్రకారం వుండడం చూసి విస్తుపోయాడు. 'ఇదెక్కడి చోద్యం? నేను అపహరించి గుహలో దాచిన గోవులు, గోపాలురు అక్కడ గాఢనిద్రలో వుండగా, వాళ్ళు మళ్ళీ యిక్కడెలా కనిపిస్తున్నారు?' అని తలపోశాడు.

తాను దాచిన గోవులు, గోపబాలురు వున్నదీ లేనిదీ కనుక్కోవడానికి బ్రహ్మ మళ్ళీ ఆ గుహ దగ్గరికి వెళ్ళి చూస్తే, వారంతా గాఢనిద్రలో వున్నారు. బ్రహ్మదేవుడు అయోమయావస్థలో పడ్డాడు. ఈ మర్మాన్ని ఎలా ఛేదించాలో ఆయన కంతుపట్టలేదు. బ్రహ్మ యొక్క యీ అయోమయ పరిస్థితిని చూసి కృష్ణుడు జాలిపడ్డాడు. ఈ మర్మాన్ని తానే ఛేదించాడు ఇప్పుడు మళ్ళీ బ్రహ్మ గోవులను, గోపబాలురను చూసినప్పుడు వాటికి బదులు అంతా కృష్ణరూపాలుగా, పలువురు కృష్ణులుగా కనిపించారు. గోవులో, గోపబాలురో కనిపించలేదు. వెంటనే బ్రహ్మదేవుడు కృష్ణుని పాదాలపై పడ్డాడు. కృష్ణుడు మందహాసంతో బ్రహ్మ నాశీర్వదించాడు. మూడుసార్లు ప్రదక్షిణంచేసి బ్రహ్మ తన లోకానికి వెళ్ళిపోయాడు.

బ్రహ్మదేవుడు దాచిన గోవులను, గోపబాలురను మళ్ళీ తెచ్చుకున్నాడు కృష్ణుడు. అసలు గోవులు, గోపాలురు రావడంతో మాయాగోవులు, గోపాలురు అంతర్థానమయ్యారు. గోపాలు రందరూ యమునాతీరంలో తమ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చలిది మూటలను తమ ముందుంచుకొని సగం తిని, గోవులతోపాటు కృష్ణుని కోసం ఎదురు చూస్తున్నారు. ఒక సంవత్సరం గడిచిపోయిన సంగతీ, ఆ కాలంలో జరిగిన వివిధ సంఘటనలు పాపం వారి కేమీ తెలియవు. అరగంట సమయంలో కృష్ణుడు గోవులతో తిరిగి వచ్చినట్లుగా వారు భావించారు.

వారందరూ కృష్ణునితో 'నువ్వింత తొందరగా వచ్చేశావా! నువ్వు వెళ్ళిన క్షణం నుండి మేం ఒక ముద్ద కూడా తినలేదు. రా, మన మందరం కూర్చుని ఆనందంగా తిందాం' అన్నారు. అలాగేనని కృష్ణుడు కూడా ఏమీ ఎరుగనట్లు వారితోపాటు అన్నం తినసాగాడు.

ధేనుకాసురుని వధ

బలరామకృష్ణులు ఆరేళ్ళ ప్రాయంలోపడ్డారు. ఒక రోజు కృష్ణుని స్నేహితుడైన సుధాముడు 'కృష్ణా! ఇక్కడికి కాస్తదూరంలో మంచి తాటివనం వుందట. అక్కడి తాటి పళ్ళు చాలా రుచిగా వుంటాయని అంటారు. కానీ ఆ తోటకు ధేనుకాసురుడనే క్రూరరాక్షసుడు కాపలా కాస్తున్నాడు. వాడు నరమాంసభక్షకుడు కాబట్టి ఎవ్వరూ అటుకేసి వెళ్ళడానికి సాహసించరు. మన స్నేహితు లందరూ ఆ పళ్ళను తినాలని కుతూహలపడుతున్నారు. ఆ పళ్లు తేవడానికి నీ ఒక్కడివే సమర్థుడవు' అన్నాడు.

చిరునవ్వుతో కృష్ణుడు సరేనంటే, అందరూ ఆ తోట వైపు బయలుదేరారు తోటలో కెళ్ళగానే బలరాముడు తాటి చెట్లను పట్టుకుని ఊపేసరికి, గుత్తులు గుత్తులుగా తాటిపళ్ళు క్రిందపడ్డాయి. ఆ శబ్దం విన్న ధేనుకాసురుడు పెద్ద గాడిద రూపంలో ఓండ్రపెడుతూ వారి మీద పడ్డాడు. ముందు బలరాముడి మీద పడి తన రెండు కాళ్ళతో అతడిని తన్నాడు. తరువాత మిగిలిన పిల్లల మీద పడి వారిని భయపెట్టసాగాడు. తిరిగి బలరామునిమీద కొచ్చాడు. కాని యీసారి బలరాముడు తయారుగా వున్నందువల్ల ఆ గార్దభం వెనుక కాళ్ళు రెండూ పట్టుకుని గిరగిర త్రిప్పి ఓ మహావృక్షం కేసి విసిరాడు. ఆ దెబ్బకు దాని తల పగిలి, అక్కడి కక్కడే చచ్చి పడింది. ధేనుకాసురుని మరణం చూసి మండిపడ్డ వాడి అనుచరులు, బంధువులు ఒక్కుమ్మడిగా బలరామకృష్ణుల మీది కొచ్చారు. కాని బలరామకృష్ణులు వాళ్ళ నందరినీ అవలీలగా చంపేశారు. తరువాత గోపబాలు రందరూ తృప్తిగా తాటిపళ్ళను తిన్నారు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కృష్ణుడు కాళీయుని పడగపై నృత్యం చెయ్యటం

ఒకనాడు కృష్ణుడు పెందలకడనే లేచి గోవులతో పాటు యమునా తీరాని కెళ్ళాడు. స్నేహితులతో చాలాసేపు ఆడుకుని, అలిసిపోయి ఒకచోట కూర్చున్నాడు. మరి కొందరు గోపాలురు గోవులను కొంతదూరం తోలుకెళ్ళి,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



దాహం వేసేసరికి ఒక మడుగు వద్ద ఆగారు. ఆ మడుగులో కాళీయు డనే మహావిషసర్పం ఉంది. ఆ కారణంవల్ల ఆ మడుగులోని నీరంతా విషపూరితమైంది. ఆ మడుగులో దిగి నీరు త్రాగిన గోపబాలు రంతా చచ్చిపోయారు. కొంత సేపటికి తన మిత్రులలో కొందరు కనబడకపోవడం చూసి కృష్ణుడు వారిని వెదుక్కుంటూ వచ్చాడు. మడుగు వద్ద వారు చచ్చిపడి వుండటం చూశాడు. గోపబాలురు పెద్దగా ఏడవసాగారు. కృష్ణుడు వారిని సముదాయిస్తూ, తన కృపా కటాక్షాలతో వారిని పునర్జీవితులను గావించాడు. వారు నిద్ర నుండి మేల్కొన్నవారిలా లేచి, ఒకరి నొకరు చూసుకో సాగారు. జరిగినది క్రమంగా జ్ఞాపకం తెచ్చుకొన్నారు. కృష్ణుని కృపాకటాక్షంతోనే తిరిగీ తాము బ్రతికామని గ్రహించారు.

కృష్ణుడు ఆ మడుగును క్షుణ్ణంగా పరిశీలించాడు. యమునానది నుండి ప్రవహిస్తున్న నీలిరంగు నీరు మడుగులో పడగానే సర్పవిషం వల్ల నల్లబడింది. ఆ మడుగు నుండి వెలువడే విషవాయువుల వల్ల మడుగుపై కెగిరే పక్షులు క్రిందపడి చచ్చాయి. మడుగు చుట్టుప్రక్కల చెట్టు చేమలు కూడా విషప్రభావంతో నశించిపోయాయి. ఆ సర్పాన్ని మడుగు నుండి పారద్రోలి, నీటిని పరిశుద్ధం చేయాలనుకున్నాడు కృష్ణుడు.

వెంటనే నడుం బిగించి మడుగులోకి దూకాడు. ఆ దూకుడు శబ్దానికి మేల్కొన్న కాళీయుడు, తన యింటికి యింత స్వాతంత్ర్యంతో వస్తున్న దెవరా అని చూశాడు. తన ముందు నీలమేఘశ్యాముడు, సుందరరూపుడైన బాలుడు నిలబడి వున్నాడు.

కృష్ణుడు మడుగులోకి దూకడం చూసిన గోపబాలురు భయంతో పరుగెత్తుకెళ్ళి యశోదకు విషయం చెప్పారు. వాళ్ళంతా ఒక్క పరుగున మడుగును చేరుకున్నారు. లోపలికి చూస్తే ఆ విషసర్పం బాలుణ్ణి పెనవేసుకుని వుంది. కృష్ణుడు చలనరహితుడుగా కనిపిస్తున్నాడు. పిల్లి ఎలుకతో చలగాటం ఆడేట్లుగా కృష్ణుడు ఆ సర్పంతో ఆడుకుంటున్నాడు, కావాలనే దాన్ని తనను పెనవేసుకోనిచ్చాడు. కాళీయుడు కృష్ణుని మరింతగా బంధిస్తూ చంపడానికి ప్రయత్నిస్తే, కృష్ణుడు తన శరీరాన్ని పెంచసాగాడు. కాళీయుడిది వ్యర్థప్రయత్నమే అయింది. మహాకోపంతో పడగలతో విషాన్ని కక్కుతూ అతణ్ణి కాటువేయడానికి ప్రయత్నించాడు. కాని కృష్ణుడు కాటు నుండి తప్పుకున్నాడు. నీళ్ళలో చాలా వేగంగా, ఎక్కడ చూసినా తనే కనబడేలా తిరగ సాగాడు. తన పడగల నెత్తి కాళీయుడు కృష్ణుని తరమ సాగాడు. అతడి పడగలు కృష్ణుని తాకనున్నప్పుడు హఠాత్తుగా కృష్ణుడు తప్పుకుంటున్నాడు. ఇలా కృష్ణుడు విసిగించడంలో కాళీయుడు బాగా అలసిపోయాడు. వాడు తన తలలను క్రిందికి దింపినప్పుడు లాఘవంతో కృష్ణుడు దాని పడగలపై నిలబడ్డాడు. వాడు కృష్ణణ్ణి క్రింద పడవెయ్యడానికి ఎంతో ప్రయత్నించాడు. అతడు ఒక పడగపై నిలబడినప్పుడు, మరో పడగతో కృష్ణుని కాటు వెయ్యడానికి ప్రయత్నిస్తే, వెంటనే అదే పడగమీదకి లంఘించేవాడు కృష్ణుడు. ఇలా పడగలపై లంఘిస్తూ నృత్యం చెయ్యసాగాడు. అలా నృత్యం చెయ్యటంవల్ల ఆతని పాదాల

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తాడనం వల్ల గొడుగులా తెరుచుకున్న కాళీయుడి పడగలలో అన్నిచోట్ల వ్రణా లేర్పడ్డాయి. పడగల నుండి అధిక రక్తస్రావం అవుతోంది. చివరికి చచ్చేస్థితి ఏర్పడింది. ఇక చేసేదిలేక సంపూర్ణ శరణాగతు డయ్యాడు కాళీయుడు. నిస్సహాయంతో చూస్తున్న కాళీయుని భార్యలు కూడా శరణు జొచ్చారు. కాళీయునిపట్ల, అతని కుటుంబంపట్ల జాలిపడ్డ కృష్ణుడు వారితో యిలా అన్నాడు: 'నేను మిమ్మల్ని చంపక వదిలేస్తున్నాను. ఇకపై మీ రీ మడుగులో వుండరాదు. ఎందరో దాహశాంతికి యిక్కడి కొస్తారు. అలాంటి ప్రదేశాన్ని విషపూరితం చెయ్యడం న్యాయం కాదు. మీరంతా సముద్రంలో స్థిరనివాసం ఏర్పరచుకోండి'.



అలాగేనంటూ ఆ సర్పాలన్నీ సముద్రం వైపుగా సాగిపోయాయి. ఆనందాశ్రువులతో యశోద కృష్ణుని గాఢంగా కౌగిలించుకుంది.

ప్రలంబాసురుని వధ

ఒకరోజు బలరామకృష్ణులు గోవులతో అడవికి వెళ్ళారు. కృష్ణుడు పిల్లనగ్రోవిని ఊదుతూ నాట్యం చేయసాగాడు. కొందరు గోపబాలురు అతడితోపాటు పాడగా, కొందరు తాళ మృదంగములు వాయించారు, మరికొందరు చప్పట్లు కొట్టారు. అతని మువ్వలరవళులు, వేణుగానమూ విని అడవిలోని నెమళ్ళు అతన్ని అనుసరిస్తూ తమ పించాలు విప్పి ఆడసాగాయి. స్వర్గమే క్రిందకు దిగివచ్చినట్లనిపించింది.

నాట్యం ముగిశాక క్రీడలు ప్రారంభ మయ్యాయి. అప్పుడు ప్రలంభు డనే రాక్షసుడు కృష్ణుని చంపాలని అక్కడి కొచ్చాడు. వాడు గోపబాలుని రూపం ధరించి, యితర బాలురలో కలసిపోయాడు. కాని కృష్ణుని దృష్టినుండి తప్పించుకోగలడా? ఏమీ ఎరగనట్లు వాడితో స్నేహం చేసుకున్నాడు. తర్వాత నూతనమైన పోటీ ప్రారంభించడానికి వారిలో వారు రెండు సమ ఉజ్జీలుగా విడిపోయారు. బలరాముడు ఒక ఉజ్జీలో, కృష్ణుడు మరో ఉజ్జీలో వున్నారు. పోటీలో ఓడిన వారు గెలిచిన వారిని తమ భుజాల మీద ఎక్కించుకుని తిరగాలి. కృష్ణుని పక్షం ఓడిపోయింది కాబట్టి బలరాముని పక్షం వారికి మంచిస్వారీ లభించింది. వారు కృష్ణుని పక్షం వారి భుజాలపై కూర్చుని స్వారి చేశారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కృష్ణుడు సుధాముని మోస్తూవుంటే. గోపబాలుని రూపులో వున్న ప్రలంభుడు బలరాముని మొయ్యసాగాడు. ముందుగా బలరాముని చంపాలనుకున్న ప్రలంభుడు ఎవరూ గమనించని సమయం చూసి బలభద్రుని దూరంగా ఎత్తుకెళ్ళాడు. వెంటనే రాక్షసరూపం ధరించాడు అసలు పరిస్థితి గ్రహించిన బలరాముడు తన పిడికిలి బిగించి శక్తినంతా కూడదీసుకుని వాడి తలమీద పిడిగుద్దు గుద్దాడు. ఆ దెబ్బతో వాడి తల పగిలి రక్తం క్రక్కుతూ, విలవిల తన్నుకుని చచ్చాడు. ఆ రాక్షసుణ్ణి అలా చంపినందుకు అందరూ బలరాముని అభినందించారు.

Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కృష్ణుడు దావానలాన్ని మ్రింగటం

మరో రోజు కృష్ణుడు తన స్నేహితులతోపాటు గోవులను తోలుకుని అడవిలో కెళ్ళాడు. గోవులు మేత మేస్తూ అలాగే దట్టమైన అరణ్యంలో కెళ్ళాయి. బాలురంతా ఆటపాటలలో మునిగివున్నప్పుడు హఠాత్తుగా నలుదిక్కులా దావాలనం చుట్టుముట్టడం గమనించారు. అది చెట్టుచేమలను ధ్వంసం చేస్తూ వారి వైపుకు రాసాగింది. గోవులను చూస్తే అవి కనబడలేదు. కృష్ణుడు పిల్లనగ్రోవిని ఊద సాగాడు. ఆ గానమాధుర్యం విని పరమానందంతో గోవులు తాము వున్న చోటునుండే 'అంబా, అంబా' అంటూ అరవసాగాయి. వాటిని దావానలం చుట్టిముట్టినందువల్ల అవి కదలలేకున్నాయి. గోవులు అపాయంలో వున్నాయని గ్రహించాడు కృష్ణుడు. వాటి అరుపులు వచ్చిన దిక్కుగా స్నేహితులతో వెళ్ళాడు. అప్పటికే దావానలం నలుదిక్కులా వ్యాపించింది. అగ్నిజ్వాలలు మిన్నంటుతున్నాయి. గోపాలురు భయకంపితులై 'కృష్ణా! యీ దావానలం మనల్ని కాల్చి బూడిద చేసేస్తుంది. ఎలాగైనా దీని బారినుండి మమ్ము రక్షించు' అని వేడుకున్నారు.

'భయపడకండి! నే నుండగా మీ కే ఆపదా రాదు. మీ రంతా కళ్ళు మూసుకోండి. నేను కళ్ళు తెరవమన్నప్పుడే తెరవండి' అన్నాడు కృష్ణుడు.

వెంటనే వాళ్ళందరూ కళ్ళు మూసుకున్నారు. కృష్ణుడు తన యోగశక్తితో ఆ భీకర దావానలాన్ని మ్రింగేశాడు. దావానలం అతని ఉదరంలోకి వెళ్ళిపోయింది. కాని కృష్ణుణ్ణి అదేం చెయ్యలేదు.

'ఇక కళ్ళు తెరవండి' అన్నాడు కృష్ణుడు. వారు కళ్ళు తెరిచి చూసేసరికి దావానలం వున్న చోటు తెలియలేదు. వాతావరణం చల్లగా వుంది. ఆనందంతో వారంతా కృష్ణుని ప్రశంసించారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఋషిపత్నుల భక్తి

యథాప్రకారం ఒకరోజు కృష్ణుడు గోవులతోపాటు అడవికి వెళ్ళాడు. ఆ రోజు ఎండ ఎక్కువగా వుంది. కృష్ణుడు స్నేహితులతోపాటు యమునా నదిలో చక్కగా స్నానంచేసి ఆడుకోసాగాడు. మధ్యాహ్నమైంది. అందరికీ ఆకలి వేస్తోంది. వారు కృష్ణునితో 'కృష్ణా! మాకు చాలా ఆకలిగా వుంది. తినడానికి ఏదైనా దొరికితే బాగుండును' అన్నారు.

కృష్ణుడు కాస్త ఆలోచించి 'కొందరు ఋషులు దగ్గరలో యాగం చేస్తున్నారు. మీరు అక్కడికి వెళ్ళి బలరామ కృష్ణులు పంపినట్లుగా చెప్పి ఆహారం అడగండి' అని పంపించాడు. వారు కూడా అలాగే వెళ్ళి 'పూజ్యులారా! మేము బృందావన వాసులం ఆవులను మేపుకోవడం కోసం యీ అడవికి వచ్చాం. బలరామకృష్ణులు కూడా మాతోపాటే వచ్చారు. మాకు ఆకలిగా వుంది. తినడానికి ఏదైనా పెట్టండి' అన్నారు.

కాని ఆ ఋషులకు యజ్ఞప్రసాదాన్ని యాదవులకు యివ్వడానికి మనసొప్పలేదు. గోపబాలుర మాటలకు జవాబు కూడా యివ్వలేదు. ఆ బాలురు కాస్సేపు వేచివుండి, నిరాశతో తిరిగివెళ్ళి జరిగిన సంగతి కృష్ణునితో చెప్పారు. కృష్ణుడు నిరాశపడలేదు. 'మిత్రులారా! బాధపడవద్దు. మీరు మళ్ళీ వెళ్ళి ఋషిపత్నులతో మా విషయం చెప్పండి. మీకు తప్పకుండా ఆహారం లభిస్తుంది' అన్నాడు. గోపబాలురు మళ్ళీ వెళ్ళి ఋషిపత్నులతో యిలా అన్నారు: 'మేం కృష్ణుని పనుపున మీ వద్దకు వచ్చాం. కృష్ణుడు బలరాముడితోపాటు దగ్గిర అడవిలో ఆవులను మేపుతున్నాడు. మా కందరికీ ఆకలిగా వుంది. భోజనం పెట్టండి'.

కృష్ణుని పేరు విన్న తక్షణం వారిలో సంతోషం పెల్లుబకసాగింది. వా రంతవరకూ కృష్ణుని గూర్చి విన్నారే గాని చూసివుండలేదు. వారు వెంటనే రుచికరములైన అనేక భక్ష్యాలను తీసుకుని కృష్ణుని చూడడానికి బయలు దేరారు. అల్లంత దూరంలో బలరాముడితో నిలబడివున్నాడు కృష్ణుడు! ఎంతో కన్నులపండువగా వుందా దృశ్యం! ముగ్ధ మోహనాకారుడైన నీలమేఘశ్యాముడు చేతిలో పిల్లన గ్రోవితో, కంఠాన వనమాలతో శోభాయమానంగా వున్నాడు. కృష్ణుడు సాదరంగా వారిని ఆహ్వానించాడు. వారందరూ సంభ్రమాశ్చర్యాలతో నోట మాటరాక కృష్ణుని అలానే చూస్తూ వుండిపోయారు.

అప్పుడు కృష్ణుడు వారితో 'ప్రియులారా! మీరంతా యిక వెళ్ళిపొండి. మీ భర్తలు ఎదురుచూస్తూ వుంటారు. వారి యజ్ఞకార్యాల్లో మీరు సహాయపడాలి కదా' అన్నాడు.

అప్పుడు వారిలో ఒకామె 'కృష్ణా! మాపట్ల ఇంత నిర్దాక్షిణ్యం వహించడం నీకు న్యాయమా? ముద్దు లొలికే నీ ముఖారవిందాన్ని చూడకుండా మే ముండగలమా? పైగా మా భర్తలు వెళ్ళవద్దని వారించినా మేము వచ్చేశాము. ఇప్పుడు మేం తిరిగి వెళితే గడప తొక్కనివ్వరు మేము సంపూర్ణ శరణాగతితో నీ వద్దనే శాశ్వతంగా వుండిపోతాం' అంది.

కృష్ణుడు పరామర్శగా యిలా అన్నాడు: 'మీ ప్రేమానురాగాలు, అచంచల భక్తి నే నెరుగనివికావు. మీ భర్తలను, బంధువులను వదలివేయడం శ్రేయస్కరం కాదు. మీరు తిరిగి వెళ్ళగానే మీ భర్తలు మిమ్మ సంతోషంతో ఆహ్వానిస్తారని నేను హామీ యిస్తున్నాను. నే నెన్నడూ మీ హృదయాల్లో విరాజిల్లుతూ వుంటాను. మీ రెప్పుడూ నన్నే తలుస్తూ వుండండి. అప్పుడు నన్ను చూసినంతటి ఆనం దాన్ని అనుభవిస్తారు. నన్ను గురించిన తలంపులు తీవ్రతర మైనప్పుడు నన్ను మీరు ప్రత్యక్షంగా దర్శించవచ్చు'.

ఆ తర్వాత ఋషిపత్నులు వెళ్ళిపోవడానికి మన సొప్పక, ఎలాగో తిరిగి వెళ్ళిపోయారు. వారి భర్తలు వారిని ఆదరంతో పలుకరించారు.

కృష్ణుడు వారు తెచ్చిన వివిధ భక్ష్యాలను స్నేహితులతో కలిసి ఆరగించాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గోవర్ధన గిరిని ఎత్తటం

ప్రతి సంవత్సరం యాదవులందరు ఒక గొప్ప యజ్ఞం జరిపించేవారు. ఇప్పుడు ఆ యాగం కోసం సిద్ధపడుతున్నారు. కృష్ణుని యింట కూడా అంతా హడావిడిగా పనులు చేస్తున్నారు. నందుని సమీపించి కృష్ణుడు 'నాన్నా! మన యింట్లో ఏదన్నా గొప్ప పండుగ చేసుకోబోతున్నామా?' అని అడిగాడు.

నందుడు ప్రేమగా కృష్ణుని ఒడిలో కూర్చోబెట్టుకుని, 'అవును కృష్ణా! మనం ఇంద్రుని ప్రీతికోసం పెద్ద యజ్ఞం చెయ్యబోతున్నాం. ఇంద్రుడు వర్షానికి అధిదేవత కదా! మన పెన్నిధి గోవులు. గోవులకు మంచి మేత దొరకాలంటే వర్షాలు బాగా కురవాలి. మనం చేసే యజ్ఞానికి సంతుష్టుడై ఇంద్రుడు సకాలంలో వానలు కురిపిస్తాడు' అన్నాడు.

కాని నందుని మాటలు కృష్ణుడికి అర్థవంతంగా తోచలేదు. అందుకని కృష్ణుడు, 'నాన్నా! యింద్రుడికి వర్షంతో పనేమిటి? వానలు కురవడం ప్రకృతి నియమానుసారం జరుగుతుంది. మన అధీనం క్రింద వచ్చే పొలాలంటూ ఏవీలేవు. మనం దేశసంచారులం. అడవుల్లో, కొండల్లో వుంటూ జీవనం సాగిస్తున్నాం. ఈ గోవర్ధన పర్వతం మన గోవులకు కావలసినంత పచ్చిక నిచ్చి పోషిస్తున్నది. కాబట్టి మనం యీ గోవర్ధనగిరిని, బ్రాహ్మణులను, గోవులను పూజించడమే మనం చెయ్యవలసింది' అన్నాడు.

కృష్ణుని సలహాను అందరూ ఆమోదించారు. కృష్ణుడు వాళ్ళతో, 'ఇంద్రయాగం చెయ్యడానికి సమకూర్చిన వస్తువుల నన్నిటినీ తెప్పించండి. పాయసాలు, అపూపాలు, గోధుమ పిండివంటలు చేయించండి. బ్రాహ్మణులకు గోవులను దానం యివ్వండి. అన్నార్తులకు భక్ష్యాలిచ్చి తృప్తి పరచండి. ఆవులకు పచ్చిక మేపండి. నూతనవస్త్రాలు ధరించి, బంధువులతో విందు భోజనాలు చేసి పండుగ చేసుకోండి' అన్నాడు.

శ్రీకృష్ణుడు చెప్పినట్లే వాళ్ళు పర్వతానికి ప్రదక్షిణం చేసి, దానిని పూజించారు. వారికి విశ్వాసం కలిగించడానికి కృష్ణుడు తన సహజరూపంలో వుంటూ పర్వతాకారాన్ని కూడా ధరించి, వారి పూజలను, నైవేద్యాలను స్వీకరించాడు. గోపకులంతా ఎంతో తృప్తితో వారి యిళ్ళకు మరలారు.

శ్రీకృష్ణుడు తన యాగాన్ని జరుగనీయకుండా అడ్డుపడ్డాడని దేవేంద్రుడు ఎంతో కోపించి, ప్రళయకాలంలో విజృంభించే సంవర్తక మేఘాలను పిలిచి యిలా ఆజ్ఞాపించాడు: 'ఈ గొల్లల అఘాయిత్యం చూశారు కదా! కృష్ణుని మాటలు నమ్మి, వెట్టులైన గొల్లలు నా యాగాన్ని విడవడమే మేలని నిర్ణయించారు. వారికి తగిన శాస్తి చెయ్యాలి. మీ మెరుపులతో వారిని కప్పేసి, గోవులతోసహా వాళ్ళు వెంటనే చచ్చేటట్లు రాళ్ళవర్షం కురిపించండి. నేనూ ఐరావతం ఎక్కి మీ వెనుకే వస్తాను'.

ఇంద్రుడిచే ఆజ్ఞాపించబడ్డ మేఘాలు మహావాయు ప్రేరితాలై వెళ్ళి నందుని మందను క్రమ్మేసి, ప్రచండగతి సూర్యమండలాన్ని కప్పి, ఆకాశంలో చిల్లులు పొడిచినట్లు జలధారలు కురిపిస్తూ, శిలలను వర్షిస్తూ, పిడుగులను రువ్వుతూ, మిట్టపల్లాలు సమతల ప్రాంతాలై అంతా జలమయం చేసేశాయి. ధేనువులు భయంతో అంబారవాలు చేయసాగాయి. గోపకులు శిలాపాతానికి తట్టుకోలేక గడగడ వణుకుతూ, గోవిందుని పిలువసాగారు. గోపికలు పూర్తిగా తడిసిపోయి, పిల్లలను తీసుకుని కృష్ణుని రక్షించమని పెద్దగా అరవసాగారు.

వారి మొర విన్న కృష్ణుడు 'ఇదంతా ఆ యింద్రుడి పని. ఇంద్రపదవిలో వున్నందున గర్వం అతిశయించింది. కళ్ళు నెత్తికెక్కాయి. ఇతడికి గుణపాఠం నేర్పించాలి' అనుకున్నాడు.

పిదప కృష్ణుడు తామరమొగ్గను ఎత్తినట్లుగా అవలీలగా గోవర్ధన పర్వతాన్ని పెకలించి, కుడిచేతితో ఎత్తి గొడుగులా పట్టుకుని 'అమ్మా, తండ్రీ! అందరూ యీ



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పర్వతం క్రిందికి సురక్షితంగా వచ్చేయండి. చూడడానికి బాలుడుగా వున్న నేను యింత పెద్దకొండ బరువును భరించ గలనా అనే సందేహం వద్దు. ఈ భూమండలమే పడ్డా నా చెయ్యి చలించదు' అంటూ భరోసా యిచ్చాడు. ఈ మాటలు విని గోపకులు సంతోషంగా కొండ క్రింది భాగానికి గోవులతో సహా వచ్చేసి, కృష్ణుని స్తుతిస్తూ హాయిగా వుండ సాగారు. కృష్ణుని కృపావిశేషాన వారికి ఆకలిదప్పులు తెలియలేదు.

ఇలా యింద్రుడు ఏడు రోజులు ఎడతెగక వర్షం కురిపించినా, గోపకులను ఏ మాత్రం బాధించలేక విసిగి పోయాడు. కృష్ణుడు నిద్రాహారాలు మాని ఏడు రోజులు ఆ పర్వతాన్ని పూలబంతిలా ఒకవేలితో పట్టుకున్నాడు. కృష్ణుని అద్భుతశక్తికి అచ్చెరువొందిన యింద్రుడు పరాభవంతో మేఘాలను మళ్ళించుకున్నాడు.

వెంటనే నభోమండలంలో సూర్యుడు ప్రకాశించ సాగాడు. కృష్ణుడది చూస్తూ 'గాలివాన ఆగిపోయింది. ఇక భయం లేదు. మీ రంతా గోగణాలతో బైటికి రండి' అన్నాడు. అది విని అంతా గోవత్సాలతోను, గోగణాలతోను, శకటాలతోను బయటికి వచ్చారు. కృష్ణుడు యథాప్రకారం ఆ పర్వతాన్ని భూమిమీద వుంచాడు. వల్లవు లందరూ కృష్ణుని కౌగిలించుకుని వేనోళ్ళ కీర్తించారు. పెద్దలు దీవించారు.



Sri Vidyabharathi Book Centre, Srinagar

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీకృష్ణుడు ఒంటరిగా వున్నప్పుడు దేవేంద్రుడు వచ్చి, అతడి పాదాలపై పడ్డాడు. ఇప్పుడు అతడి గర్వం పూర్తిగా నశించిపోయింది. కృష్ణుడు అతణ్ణి మన్నించి 'దేవేంద్రా! స్వర్గరాజ్య సంపద వుందనే గర్వంతో కన్నుగానక వున్న నీకు తగిన బుద్ధి చెప్పాలనే నీ యాగం మాన్పించాను. నువ్వు యికపై నా ఆజ్ఞను నెరవేరుస్తూ, నీ పదవిలో వుండు. నీకు మేలు కలుగుతుంది. వెళ్ళు' అన్నాడు.

అప్పుడొక గోవు అక్కడికొచ్చింది. అది కామధేనువనే దేవలోకానికి చెందిన ధేనువు. కోరిన దానిని ప్రసాదించే గోమాత. అది కృష్ణునితో 'శ్రీహరీ! మీరు గోకులంలో జన్మించడం మా మహాభాగ్యం. నా బిడ్డలైన గోవుల నన్నిటిని మీరు రక్షిస్తున్నారు. మాకు మీరే జగద్రక్షకులు. మిమ్ము యింద్రునిగా పట్టాభిషేకం చెయ్యాలని బ్రహ్మదేవుని ఆజ్ఞానుసారం యిక్కడికి వచ్చివున్నాం' అంది. అలా అంటూ కామధేనువు తన క్షీరంతోను, గంగాజలంతోను కృష్ణునికి అభిషేకం గావించింది. ఇంద్రుడు ఐరావతాన్ని పంపి బంగారు పాత్రలో గంగాజలాలు తెప్పించి, కృష్ణునికి అభిషేకం చేశాడు. అప్పుడు యింద్రుడు, 'ఈ రోజునుండి మిమ్ము గోవిందుడుగా పేర్కొంటాము. మీరు గోవులను మాత్రమే కాకుండా లోకాన్నంతా రక్షించడంవల్ల గోవిందుడని పిలవడం జరిగింది. నేను దేవతలకు మాత్రమే యింద్రుడను. కాని, మీరు సకల జీవరాసులకూ ఇంద్రుడవు'.

ఇలా గోప గోగణపంగా శ్రీకృష్ణుని అభిషిక్తునిచేసి, దేవేంద్రుడు తన లోకానికి వెళ్ళిపోయాడు.

Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నందుని వరుణ నగరం నుండి తీసుకురావటం

నందుడు ఒకనాడు వేకువజామున, అది అసుర సమయమని తెలియక యమునలో స్నానానికి వెళ్ళాడు. అతడు నీటిలో మునక వెయ్యగానే వరుణుని భటు డొకడు అతన్ని వరుణ మందిరానికి తీసుకెళ్ళాడు. తక్కిన గోపకు లందరూ నందుని కానక భయంతో కృష్ణునకు యీ విషయం చెప్పారు. కృష్ణుడు తన యోగశక్తితో జరిగిన విషయం తెలుసుకుని యమునలో దూకి తిన్నగా వరుణ మందిరానికి వెళ్ళాడు.

శ్రీకృష్ణుని చూడగానే వరుణుడు తత్తరపాటుతో ఎదురేగి, గౌరవంతో పూజించి 'దేవా! నీ రాకవల్ల నా మందిరం పవిత్రమయింది. నేను ధన్యుడనయ్యాను. నా నోములు ఫలించాయి. నా భటుడు తెలియక నీ జనకుని తీసుకువచ్చాడు. తప్పును మన్నించి నీ ప్రియజనకుని తీసుకు వెళ్ళు' అన్నాడు. శ్రీకృష్ణుడు వరుణుని మన్నించి నందుని తీసుకువెళ్ళాడు.

శ్రీకృష్ణుని యిలాంటి మానవాతీత కార్యాలు గమనించిన యాదవు లందరు అతడు సాక్షాత్తు భగవంతుడేనని దృఢంగా విశ్వసించారు. వారికి వైకుంఠం దర్శించాలనే కోరిక కలిగింది. కృష్ణుడు వాళ్ళ కోరికను గ్రహించి వారికి తన నిత్యధామమైన వైకుంఠాన్ని చూపించాడు. శ్రీమన్నారాయణుని శ్రీకృష్ణుడుగా చూసిన గోపకు లందరూ తాము ధన్యులైనట్లు భావించి, కృష్ణుని వేనోళ్ళ కీర్తించారు. భగవంతుని లీలలు పరమాద్భుతాలు గదా!

నందుని కొండచిలువ పట్టుకోవటం

ఒకరోజు నందాదులైన గోపకు లందరు బండ్లెక్కి అంబికా వనానికి జాతరకు వెళ్ళారు. అక్కడ సరస్వతీ నదిలో స్నానాలుచేసి, ఉమామహేశ్వరులను పూజించి, కానుక లిచ్చి, తాము జలపానం మాత్రం చేసి, నియమంతో వున్నారు. ఆ సమయంలో నిద్రలో వున్న నందుని ఒక కొండచిలువ పట్టుకుని మ్రింగసాగింది. నందుడు కృష్ణుని కోసం కేకలు పెట్టసాగాడు. గోపకు లందరూ మేల్కొని కర్రలు, దుంగలు పట్టుకొచ్చి దాన్ని మొత్తారు. కాని అది ఎంతటికీ నందుని వదల్లేదు. అప్పుడు అక్కడి కొచ్చిన కృష్ణుడు ఆ సర్పాన్ని తన కాలితో త్రొక్కాడు. అప్పుడొక అద్భుతం జరిగింది ఆ కొండచిలువ తన రూపాన్ని త్యజించి గంధర్వుని రూపం పొంది కృష్ణునికి మ్రొక్కి, 'స్వామీ! నేను సుదర్శను డనే విద్యాధరుడను. నాకు సుందర రూపంతోపాటు సంపద కూడా వుందన్న గర్వంతో మదించి విమానంలో విచ్చలవిడిగా తిరుగుతూ, ఒకచోట కురూపులై వున్న ఆంగిరసులను ఋషులను చూసి నవ్వాను. వారు రూపగర్వంతో మమ్ము పరిహసించావు కాబట్టి కొండచిలువగా పడివుండు' అంటూ శపించారు. అప్పటినుండీ యీ శరీరంతో పడివున్నాను. ఈనాడు నీ పాదతాడనంతో శాప విముక్తుడినైనాను' అంటూ మళ్ళీ కృష్ణునికి ప్రణామంచేసి తన లోకానికి వెళ్ళిపోయాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శంఖచూడుని సంహరించటం

ఒకనాటి రాత్రి శ్రీకృష్ణుడు, బలరాముడు యమునా తీరానికి వెళ్లారు. గోపికలూ అక్కడికి వచ్చారు. పండు వెన్నెల కాస్తున్న ఆ రాత్రి శ్రీకృష్ణుడు తన పిల్లనగ్రోవిని తీసుకుని ముగ్ధమనోహరంగా గానం చెయ్యసాగాడు. ఆ గానానికి పరవశులై గోపికలు శ్రీకృష్ణునితో పాటు నాట్యం చేయసాగారు. ఆ సమయంలో అటువైపుగా వెళుతున్న శంఖచూడు డనే కుబేరుని భటుడు గోపికల సౌందర్యాన్ని చూసి మోహావశుడై తన యోగబలంతో వారిని ఉత్తర దిక్కుగా ఎత్తుకుపోసాగాడు. ఆ యువతులు పులికి చిక్కిన గోవుల వలె ఎంతో భయంతో 'రామా! కృష్ణా! మమ్ము కాపాడండి' అంటూ మొరపెట్టసాగారు. ఆ మొర విని మహాశక్తివంతులైన సోదరు లిద్దరూ వారికి ధైర్యం చెబుతూ, మద్దిచెట్లను తీసుకుని అతడిని వెంబడించారు. శంఖచూడుడు వీరిని చూసి భయపడి, ఆ స్త్రీలను విడిచి, ప్రాణభయంతో పారిపోసాగాడు. శ్రీకృష్ణుడు గోపికలను జాగ్రత్తగా చూస్తుండమని అన్నకు చెప్పి శంఖచూడినిపై విజృంభించాడు. కొంత దూరంలోనే వాడిని పట్టుకుని తల మీద ఒక గుద్దు గుద్దాడు. ఆ ఘాతానికి వాడు తలపగిలి చచ్చాడు. కృష్ణుడు వాడి కిరీటంలోని రత్నాన్ని తెచ్చి అన్నకు బహూకరించాడు.

శరదృతువు ప్రారంభం

శరత్కాలం ప్రవేశించటంతో శరద్రాత్రుల వెన్నెలలు కన్నుల పండువ లయ్యాయి. మనస్సులను రంజింప చేసే ఆ రాత్రులలో నందకుమారుడు పున్నమినాటి నిండు చంద్రమండలాన్ని కనుగొని యమునానదీ తీరానికి వచ్చి తన పిల్లనగ్రోవిని తీసి జగన్మోహనంగా ఒక గీతం ఆలపించ సాగాడు. మనోహరమైన శ్రీకృష్ణుని గానాన్ని విని గోపికలు పరాయత్తచిత్తలైనారు. వారికి ఏ పని చేయడానికి చేతులాడటంలేదు. గోవులకు వత్సములను విడువలేకపోయారు. విడిచి విడువక, పిదికి పిదుకక, పిదికినా పిదికిన పాలు కాచక, కాచీ కాచిన పాలు దించక, దించినా దించిన పాలు బిడ్డల కివ్వక, యిచ్చినా భర్తలకు పరిచర్యలు చేయక, పరిచర్యలు చేసినా తాము భుజింపక, చెలికత్తెలకు చెప్పక, సహోదరులు, మామలు, మగలు, బిడ్డలు అడ్డం వచ్చి వారించినా లెక్కచెయ్యక, మేఘముల నంటు మెరుపులలా వెలువడి గోవిందుని సందర్శనానికి వెళ్ళసాగారు. భగవంతుని పొందడానికి ఉవ్విళ్ళూరే భక్తాగ్రేసరులను వారింప ఎవరి తరం?

శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళలేని గోపికలు కొందరు యిళ్ళల్లో వుంటూనే మానసికంగా శ్రీకృష్ణునే తలవసాగారు. ఆ తీవ్రతలంపుతో అతీత తురీయావస్థను పొంది కృష్ణునితో ఐక్యమయ్యారు. భక్తునికి యింతకంటె ఏం కావాలి?

తత్తరపాటుతో తన వద్దకు వచ్చిన గోపికలను చూసి కృష్ణుడు యిలా అన్నాడు: 'ఓ లతాంగులారా! ఈ రాత్రివేళ యింతదూరం మీ రెందుకొచ్చారు? ఈ ఘోరారణ్యంలో క్రూరమృగాలు సంచరిస్తూ వుంటాయి. మీ రందరు వెంటనే తిరిగి వెళ్ళిపొండి. మీ కోసం మీవా రందరూ వెదుకుతూ వుంటారు. వారి కోపం హద్దు మీరక ముందే మీరు తిరిగి వెళ్ళిపొండి'.

శ్రీకృష్ణుని యీ మాటలు గోపికలకు భరింపరాని వయ్యాయి. వారు హృదయావేదనతో 'కృష్ణా! మేము నిన్నే నమ్ముకుని వస్తే నువ్వు యిలా అనడం ఉచితమా? నీ పాదపద్మాలను పూజించాలని యిళ్ళలోని పనులన్నిటినీ మాని వచ్చాం. మా హృదయాలు ఎప్పుడూ నిన్నే కోరుకుంటున్నంయుకు కారణం తెలిసిరావడంలేదు. నిన్ను వదిలి మేం జీవించలేం. అందుకు బదులు యమునలో పడి ప్రాణత్యాగం చెయ్యడమే మేలు. అందరూ నిన్ను భగవంతుడంటారు. మాకు యిలాంటి విషయాలు అర్థంకావు. మేము మనస్ఫూర్తిగా నిన్ను ఆరాధిస్తున్నామనే విషయం మాత్రం మాకు తెలుసు. నిన్ను ప్రేమిస్తున్నట్లు మా భర్తలను, పిల్లలను కూడా ప్రేమించడంలేదని మాకు తెలుసు. మా చెవులు నీ వాగామృతం గ్రోలాలనే చూస్తున్నాయి. మా కన్నులు నీ సుందర రూపాన్నే చూస్తుండాలని కోరుతున్నాయి. మా జిహ్వ నీ నామాన్నే తప్ప మరొక దానిని ఉచ్చరించ నిచ్చ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గింపదు. ఈ ప్రేమ యిప్పటిది కాదు. నువ్వు పుట్టిననాటి నుండే మా మనస్సులు నీ పట్ల ఆకర్షితాలయ్యాయి. మాకు అభయహస్తమిచ్చి ఆనందం చేకూర్చు' అని ప్రార్థించారు.

కృష్ణుడు భక్తజన వత్సలుడు కదా! వారికి నిరాశ కలిగించకూడదని వారితో కలిసి పాడుతూ విహరించ సాగాడు. ప్రతి గోపస్త్రీ ప్రక్కన ఒక కృష్ణుడు నాట్యం చెయ్యసాగాడు. ఎంత మంది గోపికలో అందరు కృష్ణులు వున్నప్పటికీ, ప్రతి గోపికకు ఒక కృష్ణుడు మాత్రమే కని పించాడు. వారు ఆనందపారవశ్యంలో వున్నప్పుడు హఠా త్తుగా మాయమైపోయాడు.

కృష్ణుడు తమ మధ్య లేడన్న సంగతి గ్రహించి గోపికలు విరహాన్ని సహించలేకపోయారు. కృష్ణుని గుణ గణాలని, ఆతని విహార వచన రచనానురాగాలను స్మరిస్తూ, మళ్ళీ రమ్మని ప్రార్థించసాగారు. ఆ గోపకాంతలు కృష్ణు నందే మనసు నిలిపి, తన్మయత్వంలో కృష్ణలీలలను అనుక రించసాగారు.

ఇలా గోపాంగన లందరూ శ్రీకృష్ణుని పాడుతూ, నిందిస్తూ, పిలుస్తూ ప్రాధేయపడగా మనోహరాకారుడైన కరుణామూర్తి వారి సమీపంలో ప్రత్యక్షమయ్యాడు. ఇక గోపికల ఆనందాన్ని వర్ణింప ఎవరి తరం? వా రాతని పాదాలపైబడి హృదయాలకు హత్తుకున్నారు. వాళ్ళు మళ్ళీ క్రీడించసాగారు. సమయం ఎలా గడుస్తోందో వారికి తెలి యడంలేదు. కృష్ణుడు వారితో రాసక్రీడ జరపడానికి యమునానది వద్దకు తీసుకువెళ్ళాడు. ఆ యువతుల చేతులు పట్టుకుని హస్త పాద విన్యాసం చేస్తూ మండలాకారంగా నాట్యం చెయ్యసాగాడు. గోపకాంతలు ఎందరున్నారో, అందరికినీ అందరై, సుందరులకు అవ్వలి ఎడ తాన్నూ, తన కవ్వలి యెడ సుందరులును తేజరిల్లగా, ఇంద్రుడికి సైతం ఆశ్చర్యం కలిగించే రాసమండలం కల్పించాడు. తనపై అత్యంత ప్రీతిగొన్న గోపికలను ఆనందింపజేయ డానికే యీ రాసక్రీడ కల్పించాడు కృష్ణుడు. ఉత్తమ భక్తుడు భగవంతుని సాక్షాత్కారంవల్ల అనుభవించే ఆనందానికి దీటైన పరమానందాన్ని గోపికలు యీ క్రీడాముఖంగా ఆస్వాదించి, సంభరితులయ్యారు.

చివరకు ఆ సుదీర్ఘమైన రాత్రి గడచి బ్రహ్మ, ముహూర్తం సమీపించినపుడు గోపిక లందరు శ్రీకృష్ణుని, వీడ్కొని అయిష్టంగా తమ తమ నివాసాలకు వెళ్ళిపోయారు. గోపిక లందరు భయంతో తమ యిళ్ళకు వెళ్ళినా వారికి ఆశ్చర్యం గొలిపేటట్లు వారి భర్తలు ఏమీ అనలేదు. కృష్ణుడు తన యోగశక్తివల్ల గోపికలు తమ తమ యిళ్ళలో లేరనే భావాన్నే వారి భర్తల మనసులనుండి తుడిచివేశాడు. భక్తవత్సలుడైన కృష్ణుని లీలలు ఎంత అద్భుతాలు!

కృష్ణుడు అరిష్టుని చంపడం

కృష్ణుని చంపడానికి అసురులు పన్నిన పన్నాగాలు అనేకం. కాని ప్రతిసారీ చచ్చినవాళ్ళేమో అసురులే. అరిష్టు డనే రాక్షసుడు వృషభాకారంలో వచ్చి మందలో ప్రవే శించాడు. దాని మూపురం కొండ శిఖర మంత పెద్దదిగా వుంది. తన వాడి కొమ్ములతో చిమ్మితే పర్వతాలు కూడా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పెల్లగిల్లుతాయి. భయంకరమైన దాని కాలిగిట్టల వలన ఎగసే దుమ్ము సూర్యునే కమ్మేస్తుంది. ఆ వృషభం అహంకరించి వాలాన్నెతి పెద్ద రంకెవేసి నేలపై కాలు ద్రువ్వుచు, వాడి కొమ్ములు చాచి గోవత్సాలను, గోపాలురను తరుమసాగింది. వా రందరూ భయంతో కృష్ణుని అండ చేరారు. కృష్ణుడు సాహసంతో దాని ముందు కెళ్ళి 'ఒరీ రాక్షసా! ఈ అమాయకులను ఎందుకు భయపెడతావు? నీ లాంటి దుష్టులను సంహరించడానికి నే నున్నానులే' అంటూ దాన్ని మరింత

CC-O. In Public Domain. Digitized by eGangotri

రెచ్చగొట్టడానికి చప్పట్లు కొడుతూ తనపై రమ్మని సైగ చేశాడు. ఆ వృషభం గిట్టలతో నేలను త్రవ్వుతూ, తోకను త్రిప్పుతూ, కొమ్ములు వంకరగా పెట్టి, కళ్ళ నుండి నిప్పులు రాలుస్తూ కృష్ణుని తాకింది. కృష్ణుడు దాని వాడి కొమ్ములను పట్టుకుని నేలకు పడద్రోసి, ఒక కొమ్ము నూడ పెరికి, దానితోనే దాన్ని చంపాడు.



నారదుడు కంసుని కలుసుకోవటం

దేవర్షియైన నారదుడు త్రిలోక సంచారం చేస్తూ కంసుడు పంపిన రాక్షసులను కృష్ణుడు ఎలా హతమారుస్తున్నదీ గమనిస్తూ, యింకా కంసుని సంహారం ముగియనందువల్ల, యీ కార్యం త్వరితం చెయ్యడానికి కంసుని ఆస్థానానికి వెళ్ళాడు. 'కంసా! నీ కొక రహస్యం తెలియక పోయింది. దేవకీ అష్టమ గర్భంలోనిదని నీకు అందించబడ్డ ఆడబిడ్డ నిజానికి యశోదకు పుట్టిన పిల్ల. ఇంతవరకూ ఎన్నో అద్భుత లీలలు సలిపిన కృష్ణుడే దేవకి అష్టమ గర్భంలో పుట్టినవాడు. బలరాముడు రోహిణి గర్భంలో జన్మించాడు. నీ భయంవల్ల వారు నందుని యింట పెరుగుతున్నారు. ఇప్పుడు కృష్ణుడు వారి మధ్య వుండడంవల్ల నీకు భయపడరు' అంటూ కంసుని రెచ్చగొట్టాడు.

ఈ మాటలకు క్రోధతామ్రాక్షుడైన కంసుడు తన్ను మోసగించిన వసుదేవుని వెంటనే హతమార్చ నిశ్చయించాడు. కాని నారదుడు అతన్ని వారించి, ముందుగా కృష్ణుని ఎలా చంపాలో యోచించమని సలహా యిచ్చాడు. 'నారాయణ, నారాయణ' అంటూ తను వచ్చిన కార్యం పూర్తయిందని వెళ్ళిపోయాడు.

కంసుడు వెంటనే దేవకీ వసుదేవులను బంధించి చెరసాలలో వేశాడు. 'కేశి' అనే భయంకర రాక్షసుని కృష్ణుని చంపడానికి నియోగించాడు. తర్వాత మంత్రి ప్రముఖులైన భట, గజారోహక, చణూర, ముష్టిక - సాళ్వ - కోసలులను రావించి 'యోధులారా! దేవకీ అష్టమ పుత్రుడైన కృష్ణుడు బృందావనంలో వుంటున్నాడట. మీరు మల్లయుద్ధానికి తగిన ఏర్పాట్లు చేయించండి. దానికి రామకృష్ణులను రప్పిస్తాను మల్లురపోటీని ప్రకటించండి. ఇది జనానికి చక్కని ప్రదర్శనగా వుంటుంది. చాణూర ముష్టికులారా! మీరు మల్లయుద్ధంలో అత్యంత ప్రవీణులు. మీరు రామకృష్ణులను సులభంగా మర్దించి, నాకు ఆనందం చేకూర్చండి. ఓ హస్తిపకాగ్రేసరా! రామకృష్ణులు వచ్చేప్పుడు నువ్వు కువలయాపీడ గజంతోపోయి ద్వారం వద్దనే వారి నడ్డగించి, దానిని వారిపై పురికొల్పి, వారిని హతమార్చు. పరమేశ్వరునికి ప్రీతిగా చేసే ధనుర్యాగాన్ని యీ చతుర్దశినాడు చెయ్యాలి. దానివల్ల విజయం ప్రాప్తిస్తుంది' అన్నాడు.

ఇలా కంసుడు తనవారి నందరిని వివిధ పనులకు నియమించి యాదవ శ్రేష్ఠుడు తన మిత్రుడు ఐన అక్రూరుని పిలిచి, 'మిత్రమా! నీ పేరు నీ స్వభావానికి తగ్గట్లున్నది. మన యిరువురి మైత్రి నిష్కపటమైనది. గొల్లపల్లెలో వున్న ఆ భీరబాలకులు రామకృష్ణులు మహాబలవంతులట! నాకు భయపడిన దేవతలు నారాయణుని వద్ద కెళ్ళి మొరపెట్టుకోగా, ఆతడు యాదవ వంశంలో వసుదేవునికి పుత్రుడై జన్మించాడని విన్నాను. నువ్వు గోపకుల కప్పాన్ని వసూలు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చేసే నెపంతో అక్కడి కెళ్ళి, నేను చేసే ధనుర్యాగానికి వారిని తీసుకురా: వారిని తుదముట్టించడం అసాధ్యం కాదు. కోపిస్తే కొండలనైనా పిండి చెయ్యగల మదగజం కువలయాపీడం నా దగ్గర వుంది. అది వారిని సులభంగా తుదముట్టిస్తుంది. అలా కాకపోతే నా వద్దవున్న ఆరితేరిన మల్లులు చాణూర ముష్టికులు వారిని అంతమొందిస్తారు' అన్నాడు.

కంసుని మాటలు విన్న అక్రూరుడు 'రాజా! నువ్వు వెళ్ళమంటే నేను కాదంటానా? లోకంలో మానవులు తమకు జరుగబోయే దాన్ని గురించి వూహించరు. తమకు తోచినట్లు ప్రవర్తిస్తారు. దైవగతిని ఎవరూ తప్పించలేరు. నువ్వు చెప్పినట్లు నేను బృందావనానికి వెళ్ళి రామకృష్ణులను తీసుకువస్తాను' అంటూ వెళ్ళిపోయాడు.

కేశి వ్యోమాసురుల సంహారం

కంసుని ఆనతిపై కేశి రాక్షసుడు భీకర అశ్వరూపం ధరించి బృందావనంలో ప్రవేశించాడు. ఆ అశ్వం యొక్క హేషాధ్వనులకు గోప గోపికల హృదయాలు భగ్నాలయ్యాయి. కృష్ణుడు కోపంతో ఆ రాక్షసుని ఎదిరించాడు. ఆ రాక్షసుడు సింహంలా గర్జిస్తూ నోరు తెరచి శ్రీహరిని కరవడానికి వచ్చాడు. కృష్ణుడా కాటునుండి తప్పించుకునేసరికి రాక్షసుడు అతణ్ణి తన్నాడు. కృష్ణుడు ఆ తన్ను తప్పించుకుని ఆ గుఱ్ఱం కాళ్ళు పట్టుకుని గిరగిర త్రిప్పి దూరంగా విసిరేశాడు. ఆ దెబ్బకు మూర్ఛపోయిన ఆ రాక్షసుడు మళ్ళీ లేచి హుంకరిస్తూ కృష్ణుని మీది కొచ్చాడు. కృష్ణుడు ఏనుగు తొండం వలె నున్న తన చేతిని దాని నోటిలో చొప్పించి దాని కడుపులోకి పోయేట్లు చేశాడు. ఆ చెయ్యి క్షణంలో పెరగసాగింది. ఆ అశ్వానికి ఊపిరి తీయడానికి కూడా సాధ్యంకాక ఉక్కిరి బిక్కిరి అయింది. దాని కన్నులు పైకి ఉరకడంతో అది విలవిల తన్నుకుంటూ చచ్చింది. శ్రీకృష్ణుని చెయ్యి పెరగడంతో దాని కడుపు రెండుగా చీలిపోయింది.

కేశిని సంహరించాక నారదుడు శ్రీకృష్ణుని సందర్శించి, ఆతన్ని శ్రీమన్నారాయణుని అవతారంగా కీర్తించి, శ్రీకృష్ణుని దర్శించిన ఆనందంతో వెళ్ళిపోయాడు.

ఒకనాడు గోపబాలురు శ్రీకృష్ణునితో అడవికి పోయి గోవులను మేపుతూ ఇలాయనక్రీడ అనే ఆటను ఆడసాగారు. వారిలో కొందరు గొఱ్ఱెలమని, కొందరు వాటిని కాచువారమని, కొందరు దొంగలమని ఏర్పరచుకున్నారు. అప్పుడు వ్యోముడనే రాక్షసుడు గోపకుడుగా మారి దొంగల జట్టులో చేరాడు. ఆతడు తన జట్టు బాలురుని మోసగించి ఒక కొండ గుహలో ప్రవేశపెట్టాడు. నలుగురైదుగురు మాత్రం మిగిలారు. ఆ రాక్షసుడు వారిని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గుహలో నుంచి, పెద్దరాతితో దాని ద్వారం మూసేశాడు. ఇది గ్రహించిన శ్రీకృష్ణుడు వాడిమీద విజృంభించాడు. కృష్ణుని పట్టునుండి విడిపించుకోవడానికి ఆ రాక్షసుడు ఎంత ప్రయత్నించినా సాధ్యపడలేదు. వాడు విలవిల తన్నుకుంటూ శ్రీకృష్ణుని చేతిలో అసువులు బాసాడు. శ్రీకృష్ణుడు గుహ ద్వారానికి అడ్డంగా వున్న రాతిని తన్ని ముక్కలు ముక్కలుగా చేసి లోపలవున్న గోపబాలకులను విడిపించాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అక్రూరుడు బృందావనానికి రావడం

మధురానగరం చేరిన అక్రూరుడు కృష్ణుని దర్శించుకోవడానికి పరితపించసాగాడు. రాత్రంతా కృష్ణుని ధ్యానంలోనే గడిచిపోయింది. మహాయోగులు కూడా తమ యోగ దృష్టితో కనలేని పరాత్పరుడైన కృష్ణుని దర్శనం తనకు లభిస్తున్నందుకు ఎంతో ఆనందించాడు అక్రూరుడు. తనబోటి అదృష్టవంతుడు లేడనుకున్నాడు. తనకు శ్రీకృష్ణ దర్శన మహాభాగ్యం కలిగించిన కంసుడికి ధన్యవాదాలర్పిస్తూ రథం ఎక్కి బృందావనం చేరుకున్నాడు. అల్లంత దూరంలో నిలబడివున్న సుందరాకారులైన బలరామకృష్ణులను చూడగానే భక్తిపారవశ్యంలో ఆనందబాష్పాలు రాలుతుండగా సవినయంగా వారి పాదాలకు నమస్కరించాడు. భక్తవత్సలుడైన శ్రీకృష్ణుడు ప్రీతితో అతడిని చేరదీసి కౌగిలించుకున్నాడు. పిదప బలభద్రుడూ ఆలింగనం చేసుకుని చెట్టాపట్టుకుని కృష్ణునితో కూడా యింటికి తీసుకువెళ్ళి, రుచిరాన్నాలు వడ్డించి, తాంబూలం సేవించాక కృష్ణుడు అక్రూరునితో 'నీ బంధుమిత్రులంతా కుశలమే గదా! నా పుట్టుక కారణంగా చెరలో వున్న మా తల్లిదండ్రులు దేవకీ వసుదేవులు ప్రాణాలతో వున్నారా? వారు నీతో నా కేమైనా చెప్పమన్నారా? ఏ పనిమీద యిక్కడకు వచ్చావు?' అని అడిగాడు.

అక్రూరుడు నారదుడు వచ్చి కంసుడితో చెప్పిన మాటలు, కంసుడు దేవకీ వసుదేవులను చంపడానికి పూనుకుని, ఆ ప్రయత్నం మానుకుని, ధనుర్యాగం పేరు చెప్పి తన్ను పంపడం గురించి చెప్పాడు. అప్పుడు రామకృష్ణులు నవ్వుతూ తమను పరివేష్టించి వున్న నందాది గోపకులతో 'చూశారా! రాజైన కంసుడు ధనుర్యాగం తలపెట్టి, దానిని చూడడానికి మాకు ఆహ్వానం పంపాడు. కాబట్టి తప్పక వెళ్ళవలసిందే. పాలు, నెయ్యి, పెరుగు, కట్న కానుకలు కూడబెట్టి తీసుకురండి. మీ మీ బళ్ళలో మధురకు వెళ్ళడానికి సిద్ధంగా వుండండి' అన్నాడు.

అక్రూరుడు కృష్ణుని మధురకు తీసుకుని పోవడానికి వచ్చాడని తెలుసుకున్న గోపికలు మిక్కిలి కలతపడ్డారు. శ్రీకృష్ణుని చూడకుండా వారు ఎలా బ్రతుకగలరు? మరునాడు సూర్యోదయ కాలంలో శ్రీకృష్ణుడు మధురకు పయనమయ్యాడు. గోపికలు కూడా అతనితోపాటు వెళ్ళడానికి సిద్ధపడ్డారు. అప్పుడు కృష్ణుడు దూతికాముఖంగా 'నేను తిరిగి వస్తా'నని వారికి వార్త పంపి, వారి ప్రయత్నాన్ని వారించాడు. కృష్ణుడు బలభద్రునితో అక్రూరుని రథంపై

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



బయలుదేరాడు. నందాది గోపకులు బళ్ళమీద కానుక లుంచుకుని వారిని అనుసరించారు. రథం యమునాతీరం చేరుకుంది. బలరామకృష్ణులు రథం దిగి, యమునాజలం గ్రోలి మళ్ళీ రథం ఎక్కారు. అక్రూరుడు వారికి మ్రొక్కి వారి అనుమతితో ఆ నదిలో స్నానాని కెళ్ళాడు.

అక్రూరుడు యమునలో రామకృష్ణులను సందర్శించుట

అక్రూరుడు నదిలో దిగి విధిపూర్వకంగా గాయత్రీ మంత్రం జపిస్తూ నీళ్ళలో మునిగాడు. అప్పు డతడికి ఒక అద్భుత దృశ్యం కనిపించింది. ఆ నీళ్ళలో రామకృష్ణులు కనబడ్డారు. 'రథం మీద రామకృష్ణులు యిక్కడి కెలా వచ్చా'రని ఆశ్చర్యపోతూ రథంవైపు చూస్తే, అందులో కూడా వారు కూర్చుని వుండటం చూశాడు. 'ఇదేమి వింత? ఈ కల్యాణమూర్తులు రథం మీద వున్నా, నీళ్ళలోనూ కానవస్తున్నారు. ఇది నా భ్రాంతా? లేక యథార్థమా?' అని తలుస్తూ తిరిగి నీటిలో మునిగాడు. ఈ సారి మరింత అద్భుతదృశ్యం అతడికి కనబడింది. అతనికి వెయ్యితలల ఆదిశేషుడు, ఆ శేషశయ్యపై శయనించివున్న పీతాంబరధారి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీమన్నారాయణుడు, శ్రీవత్సకౌస్తుభ వనమాలికా విరాజిత విశాల వక్షఃస్థలంతో, నీలనీరద వర్ణంతో, సనకసనందనాది భక్తసేవితుడై కనిపించాడు. వెంటనే అక్రూరుడు భక్తి సంభ్రమాలతో చేతులు జోడించి అనేక విధాల స్తుతించాడు. అప్పుడు శ్రీకృష్ణుడు ఆ నదీజలాలందే తన మొదటిరూపం చూపించి, దాని నుపసంహరించుకుని అంతర్ధానమయ్యాడు. అక్రూరుడు వెరుగుపడుతూ నీటినుండి వెలువడి రథం వద్ద కొచ్చాడు. అప్పుడు కృష్ణుడు 'అక్రూరా! నువ్వు స్నానం చేసిరావడానికి ఎందు కింత ఆలశ్యమైంది? నీటిలో ఏవేని వింతలు చూశావా?' అని అడిగాడు. దానికి అక్రూరుడు 'దేవా! నీలో లేని వింతలు మరే లోకంలోనూ లేవు. అన్ని వింతలూ నీలోనే వున్నాయి' అన్నాడు.

వారు సాయం సమయానికి మధురానగరం చేరుకున్నారు. నందాదులు అంతకుముందే మధురానగర సమీపంలోని ఒక ఉపవనంలో బసచేసి వున్నారు. బలరామకృష్ణులు వారిని చేరుకున్నారు. అక్రూరునితో శ్రీకృష్ణుడు 'నువ్వు రథం తీసుకువెళ్ళు. మేం తర్వాత వస్తాం' అన్నాడు. అప్పుడు అక్రూరుడు 'స్వామీ! నువ్వు రానిదే నేను యింటికి వెళ్ళను. నీ పాదస్పర్శతో నా యిల్లు పావనం చేయాలనే యీ దీనుని ప్రార్థన' అని విన్నవించుకున్నాడు. 'అక్రూరా! లోకకంటకుడైన కంసుని పరిమార్చాక నీ యింటికి తప్పక వస్తాను' అన్నాడు కృష్ణుడు. అక్రూరుడు బలరామకృష్ణుల రాక కంసునికి తెలియజేసి వెళ్ళిపోయాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీకృష్ణుని మధురానగర ప్రవేశం

శ్రీకృష్ణుడు బలభద్రునితోను, గోపకులతోను కలసి మధురానగరంలోని వేడుకలు చూడడానికి బయలుదేరాడు. బలరామకృష్ణులు మధురకు వచ్చారన్న వార్త కార్చిచ్చులా నగరమంతా వ్యాపించినందువల్ల, అద్భుత లీలలు గావించిన శ్రీకృష్ణుని దర్శనార్థం ప్రజలు దారికి యిరువైపులా గుమిగూడారు. వనితలు యింటి పనులన్నిటినీ వదలి మేడలపైకి చేరుకున్నారు. కృష్ణుని చూచినదే తడవుగా వారందరూ ఆతనిపై పుష్పవర్షం కురిపించారు. బలరామకృష్ణులు బాల కిశోరాలలాగా ఆ వీథుల వెంట తిరుగుతూ వెళ్ళారు.

దారిలో కృష్ణుడు దురహంకారియైన ఒక రజకుని చూసి 'మేం మీ రాజుగారి అతిథులం. మా గొల్లపల్లెలో మాకు కట్టుకోవడానికి తగిన వస్త్రాలు లేవు. నీ బట్టల మూటలో మేలైన ఉదికిన బట్టలు కనబడుతున్నాయి. వాటిని మా కివ్వు. నీకు శుభం కలుగుతుంది' అన్నాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీకృష్ణుని మాటలకు రజకుడు పరమకోపంతో, 'ఏమీ: మా రాజుగారి వస్త్రాలు మీ కివ్వాలా? వాటిని మీరు కట్టుకోవాలా? బాగుంది. పాలు, పెరుగు, నెయ్యి తిని మదించిన మీకు యిలా చెప్పటం సాధ్యం కాని మరెవ్వరూ యిలా అనడానికి సాహసించరు. కంసునికి యీ విషయం తెలిస్తే మీ ప్రాణాలు తీస్తాడు. గొల్లలైన మీకు యిలాంటి అహంకారం తగదు' అన్నాడు పొగరుగా. ఆ మాటలకు కృష్ణుడు కోపించి వాడి తలమీద ఒక దెబ్బ కొట్టాడు. వా డా దెబ్బకు క్రిందపడి మరణించాడు. ఇలా మరణించిన తమవాడిని చూసి తక్కిన రజకులు భయంతో తమ బట్టల మూటలను అక్కడే పడవేసి పారిపోయారు. బలరామ కృష్ణులు తమకు కావలసిన దుస్తులను ధరించి, మిగిలిన వాటిని తోడి గోపకుల కిచ్చాడు.

అప్పుడు ఒక సాలెవాడు వీరిని చూసి అనేక రంగులతో మిక్కిలి మెత్తని వస్త్రాలను శ్రీకృష్ణునికి సమర్పించాడు. ఆతనిపట్ల సంప్రీతుడైన శ్రీకృష్ణుడు వాటిని స్వీకరించి, తన భక్తునికి సకలైశ్వర్యాలు ప్రసాదించి, జీవితకాలం తర్వాత వైకుంఠప్రాప్తి కలిగేటట్టు వరమిచ్చాడు.

కృష్ణునికి పువ్వులపై మక్కువ. ఆ కారణంగా సుధాము డనే పూలమాలలు కట్టేవాని యింటి కెళ్ళాడు, సుధాముడు ఆనందపారవశ్యంతో వారిని ఆహ్వానించి. అతిథి సత్కారా లొనరించి, వారి పాదాలను భక్తితో పూజించి, తన జన్మ తరించిపోయిందనీ, తన యిల్లు పావనమయిందనీ పొంగిపోయాడు. వారికి అతి చక్కని పుష్పమాలికలను సమర్పించాడు. 'సుధామా! నీ కేం వరం కావాలో కోరుకో, తప్పక ప్రసాదిస్తాను' అన్నాడు కృష్ణుడు. 'దేవదేవా! నీ దర్శన భాగ్యంతోనే నా హృదయమంతా పరిపూరితమైపోయింది. నీ పాదకమలసేవ, నీ భక్తులతోటి స్నేహము, అపారమైన భూతదయ నాకు ప్రసాదించు' అని వినయంగా అన్నాడు సుధాముడు. కృష్ణుడు సుధాముడికి భక్తి పురుషార్థంతోపాటు సకల సంపదలూ ప్రసాదించి, రాజవీధికి వచ్చాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కుబ్జ

శ్రీకృష్ణుడు రాజవీథిలో నానారకాలైన ఆలేపములను పాత్రయం దుంచుకుని వస్తూన్న కుబ్జను చూశాడు. 'ఓ వనితా! నీ వెవరవు? నీ పేరేమిటి? ఈ లేపనాలను ఎవరి కోసం తీసుకెళుతున్నావు? నీ వీ లేపనాలను మా కిస్తే నీ కుబ్జత్వంపోయి చక్కనై పోతావు' అన్నాడు కృష్ణుడు. అప్పుడామె 'అయ్యా! నువ్వు చక్కనివాడివి. కాని అందరికీ చక్కదనం ఎలా వుంటుంది? నేను కుబ్జను. నన్ను త్రివక్ర అని అంటారు. నేను కంసుని దాసిని. అతడికి లేపనాలను అందిస్తాను. నన్ను అతడు మెచ్చుకుంటాడు. మీకు కావాలంటే యీ లేపనాలు తీసుకోండి?' అని బలరామకృష్ణులకు వాటి నిచ్చింది. వారు కుబ్జ యిచ్చిన లేపనాలను శరీరానికి పూసుకుని, ఆమె యెడ ప్రసన్నులయ్యారు. శ్రీకృష్ణుడు ఆమె ముక్వంకల శరీరాన్ని చక్క చేయదలచి, ఆమె పాదాలను తన పాదాలతో నొక్కిపట్టి, చేతి రెండు వ్రేళ్ళను ఆమె గడ్డం క్రింద వుంచి, మీది కెత్తగా, ఆమె శరీరంలోని వంకరలు పోయి, అప్సరసలా అందంగా రూపొందింది. భగవంతుని లీలావినోదాలు వర్ణింప ఎవరి తరం?



Sri Vidyatharathi Book Centre, Sringeri

ధనుర్భంగం

ఆమె వద్ద సెలవు తీసుకుని కృష్ణుడు తన వారితో ధనుర్యాగం జరిగే చోటికి బయలుదేరాడు. దారి వెంబడి జనం తమకు యిచ్చే తాంబూలాలు, పుష్పమాలికలు, సుగంధాలు స్వీకరిస్తూ వెళ్లారు. కంసుడు ధనుర్యాగం చెయ్యబూని యాగశాలను నిర్మించి, అందొక బ్రహ్మాండమైన ధనుస్సు నుంచాడు. కృష్ణుడు ఆ ధనుశ్శాలకు వెళ్ళి కంసుని భటులు ఎంత వారించినా పట్టించుకోక, ఆ మహాధనుస్సును అవలీలగా ఎడంచేత్తో ఎత్తి, నారిని సంధించి, ధనుష్టంకారం చేస్తూ, మదగజం చెరుకుగడను విరిచినట్లు క్షణంలో దానిని విరిచేశాడు. ఈ వింతను చూసి అక్కడివారు ఆశ్చర్యమగ్నులయ్యారు. ఆ ధనుర్భంగ ధ్వని భూనభోంతరాళాలు నిండింది. కంసుడు యీ ధ్వని విని భయంతో కంపించసాగాడు. కంసుని భటులు కోపంతో వీరిని పట్టుకోవడానికి సమీపించేసరికి, బలరామకృష్ణులు విజృంభించి, వింటిబద్దలతో వారిని కొట్టి చంపేశారు. ఇలా సోదరు లిద్దరూ మధురాపుర వీథులలో నిర్భయంగా వీరవిహారంచేసి తిరిగి తమ విడుదులకు వెళ్ళిపోయారు.

బలరామకృష్ణులు తన నగరంలోకి వచ్చి తన అనుచరులను చంపడమూ, తన వింటిని భగ్న మొనర్చడమూ విని కంసుడు కలత చెంది నిద్రలేమితో ఆ రాత్రి గడిపాడు. ఆతని కెన్నో అపశకునాలు కలిగాయి. నీరు మొదలైన వాటిలో తన నీడను చూస్తే, మొండెంపై తన తల కనబడలేదు. వెలుగులో నిలబడి చూస్తే తన నీడలో రంధ్రాలు కనిపించాయి. విషం మ్రింగినట్లు, శవాన్ని కౌగిలించినట్లు, తాను దిగంబరుడుగా వున్నట్లు, తలపై నూనె అంటుకున్నట్లు, గాడిద నెక్కినట్లు కంసుడికి కలలో కనబడింది. తనకు మృత్యువు సమీపించిందని అతడికి స్పష్టమైంది!

మరునాటి ఉదయం కంసుడు ఏర్పాటు చేసిన మల్లయుద్ధ ప్రాంగణం శోభాయమానంగా వుంది. వివిధ వర్ణాల వారంతా మల్లయుద్ధం చూడడానికి వచ్చారు. ప్రేక్షకులు క్రిక్కిరిసి వున్నారు. తూర్యధ్వనులు చెలరేగాయి. కంసుడు తన మంత్రిమండలితో అక్కడకు వచ్చాడు. ఇతర భూపాలురు కూడా వానితోపాటు వచ్చారు. నందుడు మొదలైన గోపకు లందరూ తాము తెచ్చిన కానుకలను కంసుడికి సమర్పించారు. తమ కేర్పాటు చేసిన ఆసనాలపై కూర్చున్నారు. బలరామకృష్ణులు కూడా చక్కగా అలంకరించుకుని మల్లరంగ దుందుభి ధ్వానాలు విని ఆ వైపుకు వెళ్ళసాగారు. వారికి రంగద్వారం వద్ద కువలయాపీడ మనే మత్తగజం కనబడింది. దాని మావటీడు ఆ గజాన్ని వారిపై పంపనున్నాడు.

కృష్ణుడు కువలయాపీడమును వధించుట

'ఓరీ మావటీ! ఈ మదపు ఏనుగును మాపై ప్రేరేపించడం జరిగితే మా పిడికిటి పోట్లతో నిన్ను, ఈ ఏనుగను కూడా యమపురికి పంపిస్తాం' అంటూ కృష్ణుడు జుట్టు ముడివేసి కాసెకోక బిగించి, జనం తన్ను చూసి 'బాపురే' అని కొనియాడుతూంటే యుద్ధ సన్నద్ధుడై ఆ మత్తగజాన్ని సమీపించాడు. శ్రీకృష్ణుడు బాలుడని కొంచెమైనా దయ చూపకుండా ఆ మావటీడు కువలయాపీడాన్ని ఆతనిపై నడిపించాడు. కృష్ణుడు కూడా నిర్భయంగా దానిని సమీపించి తోకపట్టి లాగుతూ తాను లేగదూడతో ఆడుకునేటట్లు



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దానితో కొంతసేపు క్రీడించి బాగా రెచ్చగొట్టాడు. దానికి దొరికినట్లే దొరికి, మరుక్షణం తప్పించుకునేవాడు. ఇక తన ఆట చాలనుకుని ఆ ఏనుగు దంతాలను పట్టుకుని దాన్ని క్రింద పడేశాడు. తర్వాత దాని దంతాలను ఊడబెరికి, వాటితోనే కొట్టి ఆ మత్తగజాన్ని చంపి, మావటీడిని కూడా చంపాడు. చెరొక దంతాన్ని భుజస్కంధాలపై వుంచుకుని బాలకిశోరాలలాగా బలరామకృష్ణు లిద్దరూ మల్లయుద్ధ రంగస్థలం ప్రవేశించారు. వారిని చూసి ప్రజ లందరూ 'ఈ జగన్మోహనాకారులు బాలురైనా సాటిలేని బలవంతులుగా కనిపిస్తున్నారు. వీరు తప్పక మహావిష్ణువు అంశాలై వుంటారు' అనుకుంటూ ఆనందించారు. రంగస్థలం నుండి యీ దృశ్యాలను చూస్తున్న కంసుడు భయవిహ్వాలు డయ్యాడు. చాణూర, ముష్టికులు కూడా ధైర్యం కోల్పోయారు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చాణూర ముష్టికుల వధ

మల్లయుద్ధానికి అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి. విఖ్యాత మల్లుడైన చాణూరుడు ముందుకు వచ్చి బలరామ కృష్ణులతో 'మీ ధైర్యసాహసాలు గూర్చి నేను విన్నాను. మీరు మల్లయుద్ధంలో కూడా నిష్ణాతులని తెలుసు. అందు వల్లనే మా మహారాజు మల్లయుద్ధంలో మీ నేర్పరితనం చూడాలనే కాంక్షతోనే యీ మల్లయుద్ధం ఏర్పాటు చేశారు. మిమ్మల్ని మల్లయుద్ధానికి ఆహ్వానిస్తున్నాం?' అన్నాడు.

కృష్ణుడు చాణూరుని కపటతను పసికట్టాడు. ఆతనితో యిలా అన్నాడు: 'ఓ మల్లవీరా! మాకు సాములు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చేతగావు. పిన్నవారం. మీరు మల్లయుద్ధంలో ఆరితేరిన యోధులు. వజ్రశరీరులు. మీతో మేము ఎలా మల్లయుద్ధం చెయ్యగలం? కాని మేము మహారాజుగారికి వినోదం కలిగింపలేమని చెప్పవచ్చా? అలాగే మీతో మల్లయుద్ధానికి మేం సిద్ధమే!'

అప్పుడు చాణూరుడు 'నాతో పోరాడడానికి నువ్వు ఎంతటి వాడవు? నేను విఖ్యాత మల్లయోధుడను. నా వద్ద ఓడిపోయి, నా కాలిక్రింద దూరని మల్లవీరులు యీ భూ మండలంలో ఎక్కడా లేరు! నన్ను తప్పుకొని ఎక్కడికీ పోలేవు. నీ కల్కితనం చూపి గర్వించలేవు. 'నేను శ్రీహరి' అని నువ్వు భావిస్తే - యిది మధురగాని వైకుంఠం కాదు. ఇది కంసుని సభగాని సన్యాసుల సభ కాదు. ఇది నా బాహు నాదంగాని నారదుని వీణాస్వనం కాదు. ఇది మల్లయుద్ధం కాని వినోదం కాదు' అంటూ కోపంతో కంపించేటట్లు భూమిని పాదాలతో కొడుతూ, నభోమండలం నిండేలా మల్ల చరచి, చాణూరమల్లుడు కృష్ణుని వైపు వచ్చాడు. కృష్ణుడూ దావానలంలా వాడిపై పడ్డాడు. వారిద్దరూ సింహాల్లా పోట్లాడసాగారు. ప్రళయాగ్నుల్లా పోరాడసాగారు. ఇటువైపు బలభద్రుడు కూడా ముష్టికుడితో మల్ల యుద్ధం చెయ్యసాగాడు.



ఆ సమయంలో పౌరకాంతలు వేడి నిట్టూర్పులు విడుస్తూ 'సుకుమార శరీరులైన యీ బాలురని పర్వతాకారులు, వజ్రసారులు నైన మల్లురతో ఢీ కొనచేసిన మన రాజు ఎంత క్రూరుడు! ఇక్కడి సభ్యులు కూడా వినోదం చూస్తున్నారేగాని యీ బాలురకు, ఆ మల్లురకు పోటీ తగదని చెప్పకున్నారు?' అని అనుకోసాగారు.

ఇలా అనేక మంది నానారకాలుగా భావిస్తూవుండగా, ఆ బాహుయుద్ధం ఘోరంగా జరుగుతోంది. కొంతసేపటికి విఖ్యాతమల్లుడైన చాణూరుడు శ్రీకృష్ణునికి లొంగిపోయాడు. కృష్ణుడు వాడి చేతులను క్రూరంగా పట్టుకుని గిరగిర త్రిప్పి నేలపై పడేశాడు. వాడు రక్తం క్రక్కుతూ ప్రాణాలు విడిచాడు. బలభద్రుడు కూడా తనను జనం మెచ్చుకొంటూ వుంటే ముష్టికునితో పెనగి, గిరగిర త్రిప్పి నేలపై కొట్టాడు. ఆ దెబ్బకు వాడు పెనుగాలివల్ల పడ్డ వృక్షంలా కూలి ప్రాణాలు వదిలాడు. ఈ భయంకర దృశ్యాన్ని చూసిన యితర మల్లు లందరు ప్రాణభయంతో చెల్లాచెదరై పారిపోయారు. కంసుడు తప్ప, అక్కడున్న వారందరూ బలరామకృష్ణులను ప్రశంసించారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీకృష్ణుడు కంసుని వధించుట

ఈ ప్రశంసలను విన్న కంసుడికి మతిపోయింది. అతడికి బలరామకృష్ణుల మీద, గోపకులపైన ప్రచండ కోపం కలిగింది. ఆతడు తన మంత్రులతో 'ఈ గోప బాలకులను నగరం నుండి బైటికి తరిమేయండి. గొల్లలను ఆక్రమించండి. క్రూరుడైన నందుని కట్టండి. వసుదేవుని చంపండి. ఉగ్రసేనుడు విరోధి పక్షపాతి. ఆతడు నా తండ్రి కాడు. ఆతణ్ణీ బంధించండి' అని ఆజ్ఞాపిస్తున్నప్పుడే జింక మీది కురికే సింహంలా శ్రీకృష్ణుడు అక్కడి జనం ఆశ్చర్యచకితులై చూస్తూండగా కంసుని చంపడానికి ఒక్క దూకుతో ఆతడున్న మంచంపై కురికాడు. వెంటనే కంసుడు తన ఖడ్గాన్ని తీసుకుని కృష్ణుని ఎదిరించాడు. కాని కృష్ణుడు గరుడుడు పామును పట్టుకున్నట్టు ఆతడి కేశాలు పట్టుకుని నేల కీడ్చి పడగొట్టాడు. ఆ దెబ్బతో కంసుని ప్రాణా లెగిరిపోయాయి. అలా చచ్చి పడివున్న కంసుని, సింహం గజాన్ని యీడ్చిన విధంగా యీడ్చాడు. 'ఆహా! ఒక గొల్లపిల్లవాడు మన మహారాజును చంపేశాడు. వాడిని పారిపోనీక పట్టుకోండి' అంటూ మిక్కిలి క్రోపంతో న్యగ్రోధుడు, గహ్వుడు మొదలైన కంసుని సోదరులు కత్తులు దూసుకుంటూ కృష్ణుని చంపడానికి వచ్చారు. బలరాముడు వారి నెదుర్కొని అవలీలగా సంహరించాడు. హతులైన కంసుడు, ఆతడి సోదరుల భార్యలు విలపించు కుంటూ వచ్చారు. కృష్ణుడు వారిని ఊరడించి పరలోక సంస్కారాలు చేయించాడు.

తర్వాత బలరామకృష్ణులు బంధితులైవున్న మాతా పితలు దేవకీ వసుదేవులను చెరనుండి విడిపించి వారికి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ప్రణామా లర్పించారు. ఎంతో కాలం తర్వాత బలరామ కృష్ణులను చూసిన దేవకీ వసుదేవులు ఆనందపారవశ్యంలో ఆనందాశ్రువులు రాలగా వారిని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

బలరామకృష్ణులు కంసుని తండ్రి ఐన ఉగ్రసేనుని కూడా చెరనుండి విముక్తుని చేసి మళ్ళీ ఆయన్ను మధురా నగరానికి రాజుగా పట్టాభిషిక్తుని చేశారు. నంద యశోదలు కూడా కొంతకాలం కృష్ణునితో సంతోషంగా గడిపి, తర్వాత బృందావనం వెళ్ళిపోయారు. కృష్ణబలరాములు దేవకీ వసు దేవుల వద్ద వుండిపోయారు.

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

Sri Krishna Avataram Part-I (Telugu) Rs.25.00

ISBN 81-7120-154-7

Vidyabharathi Book C...